WANTED

**జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.**

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

**సంప్రదించాల్సిన నెంబర్లు:**
**9492580091**

Facebook.varadhinews

# వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:1
సంచిక:17
శుక్రవారం,
20.09.2024



# 150 ఎకరాలు.. 100 కోట్లు

## దేశానికే రోల్ మోడల్‌గా స్కిల్ యూనివర్సిటీ

- ఆనంద్ మహీంద్రాకు బోర్డు చైర్మన్ బాధ్యతలు
- బ్రాండ్ ఇమేజ్ తీసుకువస్తారని విశ్వాసం
- పారిశ్రామికవేత్తలు, ప్రముఖ కంపెనీలు భాగస్వాములవ్వాలి
- 200 ఎకరాల్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ
- క్రీడాకారులకు అద్భుతమైన శిక్షణనిస్తాం
- ఒలంపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించడమే లక్ష్యం
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

నిరుద్యోగ యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'ని దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆ బాధ్యతను యూనివర్సిటీ బోర్డుకు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బోర్డుతో పాటు రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ సచివాలయంలో సమావేశమయ్యారు.

**వారధి, స్టేట్ బ్యూరో:**

స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే తన ఆలోచనలతోపాటు భవిష్యత్తు ఆకాంక్షలను సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా యూనివర్సిటీ బోర్డుతో, రాష్ట్రంలోని వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులతో పంచుకున్నారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు, ప్రముఖ కంపెనీలు ఈ విశ్వవిద్యాలయంలో భాగస్వామ్యాన్ని పంచుకోవాలని, యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పించేందుకు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున యూనివర్సిటీకి 150 ఎకరాల స్థలంతో పాటు రూ.100 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

**పారిశ్రామికవేత్తలు కలిసి రావాలి..**

రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు స్కిల్


2 లో

విద్యార్థుల నైపుణ్యత కోసమే స్కిల్ వర్సిటీ

ఆర్థిక సహకారానికి మించి, రాష్ట్రంలోని అందరు పారిశ్రామికవేత్తలు, వ్యాపార వాణిజ్యవేత్తలు ఆశించినంత చొరవ చూపాలని తగిన భాగస్వామ్యం, బాధ్యతలను పంచుకోవాలని కోరారు. డిగ్రీలు, పీజీ పట్టాలు ఉంటే సరిపోదని, ఇంజనీరింగ్ పూర్తి చేసిన లక్షలాది మంది యువకులు ఉద్యోగం ఇప్పించాలని తన వద్దకు వస్తున్నారని తనకు ఎదురైన కొన్ని అనుభవాలను సీఎం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఏటా లక్షలాది మంది యువకులు డిగ్రీలు, పీజీలు, ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నారని కానీ అందరూ ఉద్యోగాలు సాధించలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు పరిశ్రమల అవసరాలకు మానవ వనరుల కొరత ఉందని, దానిని తొలిగించేందుకు స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పాలనే ఆలోచన చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

# విద్యుత్ చార్జీలు పెంచండి

- టీజీఈఆర్సీకి డిస్కమ్‌ల నివేదిక
- రూ.1200 కోట్ల ఆదాయమే లక్ష్యం



2 లో



# తిరుపతి లడ్డూలో జంతువుల కొవ్వు..

- సంచలన రిపోర్టు బయటపెట్టిన టీటీడీ
- నిర్ధారించిన ఎన్డీడీబీ సీఏఎల్ఎఫ్ ల్యాబ్ నిర్ధారణ
- నెయ్యిలో జంతు మాంసం, కల్తీ నూనె మిక్సింగ్

2 లో



# భద్రాచలం అర్చకుడిపై.. లైంగిక వేధింపుల కేసు

- పోలీసులకు ఫిర్యాదు చేసిన కోడలు
- అర్చకుడితో పాటు ఆయన కుమారుడు సస్పెండ్

**వారధి, స్టేట్ బ్యూరో:**

భద్రాచలం దేవస్థానం ప్రధాన అర్చకుడిగా పనిచేస్తున్న పొడిచేటి సీతారామానుజాచార్యులపై లైగింక వేధింపుల ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. అదనపు కట్నంతో పాటు, లైగింకంగా వేధిస్తున్నారంటూ ఆయన దత్తపుత్రుని భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆయనపై ఆలయ అధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. తన కోడలిపైనే లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు ఏపీలోని తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్‌లో కోడలు కేసు పెట్టింది. అయితే ఈ విషయాన్ని ఆలయ

2 లో

# ఢిల్లీలో ఒక రూల్.. గల్లీలో ఒక రూలా..?

- సీఎం రేవంత్‌పై చర్యలు తీసుకోండి
- కేసీఆర్‌పై అసభ్య భాష వాడుతున్నడు
- ఖర్గే, రాహుల్ గాంధీకి హరీష్‌రావు ఫిర్యాదు



**వారధి, స్టేట్ బ్యూరో:**

రేవంత్ రెడ్డి ప్రవర్తన మహాభారతంలో దుర్యోధనుడి క్రూరత్వంలా ఉందని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ తన నైతిక ప్రమాణాలను పాటించకుండా ఇతరులకు నీతులు చెప్పడం శోచనీయమన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుబహిరంగ లేఖ రాశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అసభ్యకరమైన భాషను ఉపయోగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎంపై రేవంత్ దూషణలు, కించపరచే వ్యాఖ్యలు చేయడం అతని దిగజారుడుతనానికి

2 లో

# కొత్త రేషన్ కార్డులు వచ్చేస్తున్నాయ్..

- లబ్ధిదారులకు గుడ్ న్యూస్ చెప్పిన ప్రభుత్వం
- అక్టోబర్ 2 నుంచి దరఖాస్తుల స్వీకరణ

కొత్తగా రేషన్ కార్డులు జారీ కోసం అక్టోబరు రెండో తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రేషన్ కార్డులు జారీకి పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇవాళ సచివాలయంలో సీఎం నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు.



**వారధి, స్టేట్ బ్యూరో:**

ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహలతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, సంగీత సత్యనారాయణ, మాణిక్ రాజ్, రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు, పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ తదితరులు పాల్గొన్నారు. అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చేందుకు కసరత్తు చేశారు. అయితే ఈ అంశంపై త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డుల జారీకి మంత్రివర్గ ఉపసంఘం విధి విధానాలను రూపొందిస్తోంది. ఈ క్రమంలో ఆయా కుటుంబాల వార్షిక ఆదాయ పరిమితిని కూడా నిర్ణయించనుంది. ఇప్పటివరకు రాష్ట్రంలో రెండు ఆదాయ పరిమితుల ప్రకారం రేషన్ కార్డులు జారీ చేసేవారు. ఇప్పుడు ఈ ఆదాయ

2 లో



# మాపై దాడులు చేస్తున్నారు మేము తిరగబడితే యుద్ధమే

- నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది
- కాంగ్రెస్ నాయకులకు కింది స్థాయి పోలీసుల సహకారం
- డీజీపీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు

2 లో

# కులగణనకు సర్వం సిద్ధం

- ఇప్పటికే నిధులు కూడా విడుదలయ్యాయ్
- ఎవరెంత అరిచి గీ పెట్టినా ఆపే ప్రసక్తే లేదు
- మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు

**వారధి, స్టేట్ బ్యూరో:**

ఎవరెంత అరిచి గీ పెట్టినా రాష్ట్రంలో కులగణన చేయడం ఖాయమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. క్యాస్ట్ సెన్సస్‌కు అంతా సిద్ధమని, ఇప్పటికే ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేసిందన్నారు. రాహుల్‌గాంధీ చెప్పిన మాటలకు అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి కులగణనకు అసెంబ్లీలో తీర్మానం చేశామని, బీసీ కమిషన్‌ను నియమించుకుని క్యాస్ట్ సెన్సస్ కోసం అవసరమైన ఏర్పాట్లను అధికారులు చేస్తున్నారని చెప్పారు. ఇవాళ పీసీసీ మహేశ్‌కుమార్ గౌడ్‌కు హైదరాబాద్ రవీంద్రభారతిలో సోషల్ జస్టిస్‌క్యాస్ట్ సెన్సస్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మీటింగ్‌కు

2 లో





# ఈజీ మనీ కోసం డ్రగ్స్ అమ్మకాలు

- సరఫరా చేస్తూ పట్టుబడ్డ ఇంజనీరింగ్ విద్యార్థులు
- భవిష్యత్తును పణంగా పెట్టి డ్రగ్స్ దందా
- పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.70,000

**వారధి, స్టేట్ బ్యూరో:** ఈజీ మనీ కోసం భవిష్యత్తును పణంగా పెట్టి డ్రగ్స్ అమ్మకాలు పాల్పడుతున్న ముగ్గురు యువకులను ఎక్సైజ్ డీటీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. జూబ్లీహిల్స్ మాదాపూర్ రోడ్ నెంబర్ 37లో ముగ్గురు యువకులు 30 ఎల్ఎస్‌డీ బ్లాడ్స్ డ్రగ్స్‌ను అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా ఎక్సైజ్ డీటీఎఫ్ సీఐ శిరీష టీం సభ్యులు పట్టుకున్నారు. వారంతా ఇంజనీరింగ్ విద్యార్థులు. చదువుకుని

2 లో

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com




# తిరుపతి లడ్డూలో జంతువుల కొవ్వు..

**వారధి, స్టేట్ బ్యూరో:**

ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ పాలనలో తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వాడినట్లు కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన ల్యాబ్ నిర్ధారించింది. జులై 8, 2024న ప్రసాదం శాంపిల్స్‌ని ల్యాబ్‌కు పంపించగా జులై 17న ఎన్డీడీబీ సీఏఎల్ఎఫ్ ల్యాబ్ నివేదిక ఇచ్చింది. ఆవు నెయ్యిలో సోయాబీన్, పొద్దు తిరుగుడు, ఆలివ్, గోధుమ బీన్, మొక్కజొన్న, పత్తి గింజలతోపాటు చేప నూనె, బీఫ్ టాలో, పామాయిల్, పంది కొవ్వు కూడా వాడినట్లు నివేదికలో స్పష్టమైంది. నాణ్యమైన నెయ్యి ఎస్ వాల్యూ 95.68 నుంచి 104.32 మధ్య ఉండగా.. ఒక శాంపిల్ నెయ్యి ఎస్ వాల్యూ 19.72గా వచ్చింది. మరో రెండు శాంపిల్స్‌లోనూ ఇంచుమించు 20కి అటు ఇటుగా ఎస్ వాల్యూ ఉంది. దీనికి కారణం జంతువుల కొవ్వు, కల్తీ నూనె నెయ్యిలో కలపడమేనని ల్యాబ్ నిర్ధారించింది.

**అసలేం జరిగిందంటే..**

తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ తయారు చేసేందుకు రోజుకు 15 కేజీల నెయ్యి అవసరం అవుతుంది. నెయ్యి నాణ్యతను పరిశీలించేందుకు జూలై 8వ తేదీన ఎన్డీడీబీ కాఫ్ ల్యాబ్‌కు పంపించారు. ఎన్డీడీబీ కాఫ్ ల్యాబ్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యతను పరిశీలించింది. టీటీడీ ఉపయోగించిన నెయ్యిని పరిశీలించి ఆ నెల 16వ తేదీన నివేదిక అందజేశారు. ఇందులో ఎస్ వ్యాల్యూ ఉండాల్సిన దానికన్నా తక్కువగా ఉంది. 95.68 నుంచి 104.32కు ఉండాల్సిన ఎస్ వ్యాల్యూ 20.32 ఉండడానికి కారణం జంతువుల కొవ్వు కలవడమేనని ల్యాబ్ నిర్ధారించింది.

**లడ్డూను అపవిత్రం చేశారన్న చంద్రబాబు**

వైసీపీ హయాంలో తిరుమల పవిత్రతను భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డూ ప్రసాదం నుంచి నిత్యాన్న ప్రసాదం వరకు అన్నింటినీ సర్వనాశనం చేశారని తెలిపారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి ఉపయోగించి తయారు చేయాల్సిన శ్రీవారి లడ్డూ ప్రసాదాల్లో జంతువుల కొవ్వును కలిపారని చెప్పారు. చంద్రబాబు వ్యాఖ్యలపై టీటీడీ మాజీ చైర్మన్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణలపై కుటుంబంతో సహా ప్రమాణం చేయడానికి నేను సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే సీఎం ఆరోపణలకు కట్టుబడి ఉంటే.. వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. అలాగే సీఎం చంద్రబాబు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే.. చట్టపరంగా, న్యాయపరంగా ముందుకు వెళ్తామని వైవీ సుబ్బారెడ్డి చెప్పుకొచ్చారు.

# భద్రాచలం అర్చకుడిపై.. లైంగిక వేధింపుల కేసు

మొదటిపేజీ తరువాయి

అధికారులకు తెలియకుండా దాచిపెట్టినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. ఆగస్టు 14న తనపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆలయ అర్చకుడి కోడలు స్వయంగా ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగు చూసింది. గతకొంతకాలంగా తన మామే లైంగిక దాడికి పాల్పడుతున్నారని, అత్తతో పాటు, భర్త, ఆడపడుచులు కుటుంబ సభ్యులు కూడా వేధింపులకు గురిచేశారని చెప్పుకొచ్చింది. అంతేకాకుండా రూ.10 లక్షల కట్నం కోసం వేధించారని ఆమె ఫిర్యాదులో పేర్కొంది.0ఏపీలో కేసు నమోదైన నేపథ్యంలో తెలంగాణలో చర్యలు తీసుకున్నారు. భద్రాద్రి ఆలయ ప్రధాన అర్చకుడితోపాటు ఆయన దత్తపుత్రుడిపై తెలంగాణ దేవాదాయ శాఖ అధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. కేసు నమోదైన క్రమంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. తన పోలికతోనే ఓ వారసుడిని ఇవ్వాలని కోడలిపై వేధింపులు గురిచేసినట్లు బాధితురాలు ఫిర్యాదు లో తెలిపింది. దీంతో ఒక్కసారిగా రాష్ట్రంలో ఈ కేసు సంచలనంగా మారడంతో ఈ మేరకు భద్రాది ప్రధాన అర్చకుడు పొడిచేటి సీతారామానుజాచార్యులతో పాటు దత్తపుత్రుడు, ఆలయ అర్చకుడు పొడిచేటి తిరుమల వెంకట సీతారాంలను



విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు ఆలయ ఈఓ రమాదేవి వెల్లడించారు.

అయితే ఈ విషయం గురించి స్పందించిన ప్రధాన అర్చకుడు సీతారామానుజాచార్యులు తమ కుటుంబంలోని కలహాలను అనుకూలంగా చేసుకొని దేవాదాయ శాఖ కార్యనిర్వాహక విభాగం తనను మానసిక వేదనకు గురిచేస్తోందని ఆరోపిస్తున్నారు. ఆలయ మాడ వీధుల విస్తరణలో భాగంగా దేవస్థానం ఆలయాన్ని ఆనుకుని ఉన్న తన ఇంటిని కూల్చివేయాలని యత్నిస్తోందని ఆరోపిస్తున్న పొడిచేటి సీతారామానుజాచార్యులు అందుకు తాను ఒప్పుకోకపోవడంతోనే లేని పోని అభాండాలను వేస్తూ బాధ్యతల నుంచి తప్పించారని ఆయన ఆరోపించారు. తన భార్య వేరు కాపురం పెట్టాలని ఒత్తిడి చేస్తోందని అందుకు ఒప్పుకోకపోవడంతో కుటుంబంలో కలహాలు మొదలయ్యి కేసుల వరకు వెళ్లాయని అర్చకుడు సీతారాం చెబుతున్నాడు.



# ఈజీ మనీ కోసం డ్రగ్స్ అమ్మకాలు

మొదటిపేజీ తరువాయి

మంచి ఉద్యోగాలు సంపాదించి సెటిల్ అవ్వాల్సిన వారు జైలు ఊచలు లెక్కిస్తున్నారు. చదువుకుని ఆపై జాబ్ సంపాదించి డబ్బులు సంపాదించడం పెద్ద ప్రాసెస్ అనుకున్నారో ఏమో.. ఈజీ మనీ కోసం చెడు మార్గాన్ని ఎంచుకున్నారు. చివరకు డబ్బు సంపాదించకపోగా పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యారు. వారి వద్ద నుంచి ఒక బైక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ. 70,000 ఉంటుంది. చెన్నైకి చెందిన చరణ్ తేజ్, తోటి విద్యార్థులు కౌశిక్ తూబోటి, సయ్యద్ సర్ఫరాజ్‌లను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. చెన్నై నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి విద్యార్థులకు సప్లై చేస్తున్నటువంటి చెన్నైకి చెందిన సర్ఫరాజ్‌పై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఇతను పరారీలో ఉన్నాడు. డ్రగ్స్ పట్టుకున్న శిరీష టీంను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వివి కమలాసన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి అభినందించారు.

# 150 ఎకరాలు.. 100 కోట్లు

మొదటిపేజీ తరువాయి

యూనివర్సిటీలో భాగస్వామ్యం కావాలని, యూనివర్సిటీ పూర్తిస్థాయి నిర్వహణకు కార్పస్ ఫండ్ ఏర్పాటుకు, యూనివర్సిటీలో భవనాల నిర్మాణానికి ముందుకు రావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తమ కంపెనీల పేర్లను లేదా దాతల పేర్లను ఈ భవనాలకు పెట్టాలని అధికారులకు సూచించారు. స్కిల్ యూనివర్సిటీ బాధ్యతను బోర్డు చైర్మన్ మహీంద్రా ఆనంద్‌కు అప్పగిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తమ ఆలోచనలను వీలైనంత వేగంగా ఆచరణలోకి తెచ్చామని, ఈ రంగంలో అనుభవంతోపాటు ప్రత్యేక గుర్తింపు కలిగిన మహీంద్రా ఆనంద్ స్కిల్ యూనివర్సిటీకి తన బ్రాండ్ ఇమేజీని తీసుకువస్తారనే విశ్వాసం తమకుందన్నారు.

**200 ఎకరాల్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ**

తమ ప్రభుత్వం ఇప్పటి నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై దృష్టి సారిస్తుందని రేవంత్ వెల్లడించారు. దాదాపు 200 ఎకరాల్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పి, 2028 ఒలింపిక్స్‌లో ఇండియాకు గోల్డ్ మెడల్ తీసుకురావాలనే లక్ష్యంతో క్రీడాకారులకు శిక్షణను అందిస్తామన్నారు. ఆ యూనివర్సిటీ అభివృద్ధిలో కూడా పాలుపంచుకోవాలని ముఖ్యమంత్రి పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల ఇబ్బంది లేదని రూ.3 లక్షల కోట్ల బడ్జెట్లో వెయ్యి కోట్లు ఖర్చయినా భరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

**దసరా తరువాత కోర్సులు ప్రారంభం**

తెలంగాణలోనే అతి పెద్ద యూఎస్ కాన్సులేట్



ఉందని, ఎక్కువ మంది ఇక్కడి నుంచే అమెరికాకు వెళుతున్నారని గుర్తు చేశారు. అలాంటప్పుడు ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించే గమ్యస్థానంగా తెలంగాణ నిలబడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ముఖ్యమంత్రి కల నిజం కావాలని, ఆయన ఆశయం నెరవేరాలనే ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోర్సులు ఈ ఏడాది నుంచే ప్రారంభించాలని యూనివర్సిటీ బోర్డు నిర్ణయించింది. దసరా పండుగ తర్వాత అక్టోబర్ నెలలో కోర్సులను ప్రారంభించనున్నట్లు సూచన ప్రాయంగా వెల్లడించింది. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఈఎస్సీఐ)లో తాత్కాలికంగా కోర్సులను నిర్వహించనుంది. ముందుగా హెల్త్ కేర్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్ కోర్సులను ప్రారంభించనుంది. ఈ కోర్సుల నిర్వహణకు అపోలోతో పాటు ఏఐజీ, లెన్స్ కార్ట్, ఫ్లిఫ్ కార్ట్, అమెజాన్, అల్కార్గో, ప్రా కనెక్ట్, ఓ9 సొల్యూషన్స్ కంపెనీలు ముందుకొచ్చాయి. తొలి ఏడాది రెండు వేల మందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు వివరించారు.

ఈ మీటింగ్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, యూనివర్సిటీ బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రా, కో చైర్మన్ శ్రీని రాజు, బోర్డు సభ్యులు పి. దేవయ్య, సుచిత్రా ఎల్లా, సతీశ్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఒక రూల్.. గల్లీలో ఒక రూలా..?

మొదటిపేజీ తరువాయి

నిదర్శనమంటూ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఒక రూల్ గల్లీలో ఒక రూల్ పాటించడం కాంగ్రెస్‌కే చెల్లుతుంది అంటూ హరీష్ లేఖలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ తనే ప్రవచించిన ప్రమాణాలను పాటించకపోవడం ద్వంద ప్రమాణాలకు నిదర్శనమన్నారు. రాహుల్ గాంధీపై బీజేపీ తీవ్రవాది అని వ్యాఖ్యలు చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిందన్నారు. రాజకీయాల్లో దిగజారుడు విమర్శలను తీవ్రంగా ఖండించిందన్నారు. రాజ్యాంగ విలువలను దిగజారుస్తున్నారని మొసలి కన్నీరు కార్చిందన్నారు. అలాంటి దూషణలే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తే హై కమాండ్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీ డబుల్ స్టాండర్డ్స్ కాదా అని నిలదీశారు. ఢిల్లీలో ఒక రూల్ గల్లీలో ఒక రూల్ పాటించడం కాంగ్రెస్‌కే చెల్లుతుందని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విలువలకు విరుద్ధమన్నారు. కాంగ్రెస్ హైకమాండ్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**రాహుల్ ఎందుకు స్పందించరు..?**

కేసీఆర్‌ను రాళ్లతో కొట్టి చంపాలి.. అనే రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కాంగ్రెస్ హై కమాండ్ సమర్థిస్తుందా అని నిలదీశారు. హింసాత్మక వ్యాఖ్యలు చేయడం, జర్నలిస్టులపై దాడులు చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రకటించిన రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. పోలీసులను అడ్డు పెట్టుకొని బీఆర్ఎస్ నాయకులపై నిరాధార కేసులు పెట్టి రాజకీయ కక్ష సాధింపుకు పాల్పడడం దుర్మార్గమన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని చెప్పేందుకు ఇది నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరి మహాభారతంలో ధృతరాష్ట్రుడు దుర్యోధనుడి దుర్మార్గాలను ఉపేక్షించడం లాంటిదే అని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని.. ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తున్న ముఖ్యమంత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని హరీష్ రావు లేఖలో డిమాండ్ చేశారు.

# కొత్త రేషన్ కార్డులు వచ్చేస్తున్నాయ్..

మొదటిపేజీ తరువాయి

పరిమితిని మార్చాలా, తగ్గించాలా, ఉన్నదాన్నే కొనసాగించాలా అన్నదానిపై కమిటీ కసరత్తు చేస్తోంది. దీనిపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ నేతృత్వంలో పలువురు అధికారులు గుజరాత్, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అమలులో ఉన్న విధి విధానాలను అధ్యయనం చేశారు.

రాష్ట్రంలో 89.96 లక్షల మందికి రేషన్ కార్డులుండగా, వాటి పరిధిలో 2.1 కోట్ల మంది సభ్యులున్నారు. వీటిలో 5.66 లక్షలు అంత్యోదయ, అన్నపూర్ణ పథకాల కింద 5,416 కార్డులు ఉన్నాయి. తెల్ల కార్డుదారులకు 6 కిలోల బియ్యం (కేంద్రం నుంచి 5 కిలోలు, రాష్ట్రం నుంచి 1 కిలో) ఇస్తున్నారు. అన్నపూర్ణ లబ్ధిదారులకు 10 కిలోల



బియ్యాన్ని రాష్ట్రం ఇవ్వగా, అంత్యోదయ కార్డుదారులకు కేంద్రం 35 కిలోల బియ్యం అందజేస్తున్నాయి. కార్డుల జారీకి వార్షికాదాయాన్ని అర్హతగా తీసుకుంటున్నారు.

# కులగణనకు సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కులగణన చేపట్టాలని అడిగితే రాహుల్‌గాంధీ జాతి ఏంటని బీజేపీ నేతలు దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కులగణనకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ దాఖలు చేసినా ఇదే పార్లమెంట్‌లో కులగణనకు తీర్మానం చేస్తామని రాహుల్‌గాంధీ చెప్పారన్నారు. కులగణన చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేన్నారు.

**బీజేపీ బీసీలకు వ్యతిరేకం..**

బీజేపీ బలహీనవర్గాలకు వ్యతిరేకమైన పార్టీ అని, ఆ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక బలహీన వర్గాలకు వ్యతిరేకంగా పని చేస్తోందని మంత్రి పొన్నం ధ్వజమెత్తారు. బలహీన వర్గాల ప్రజలు బీజేపీ అసలు స్వరూపం తెలుసుకోకపోతే రాబోయే తరాలకు నష్టం తప్పదన్నారు. ఆ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక రాజ్యాంగం ప్రకారం బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఉంటే క్రిమిలేయర్ పేరుతో ఇవి అమలు కాకుండా కుట్ర చేస్తోందని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు న్యాయం జరిగే విధంగానే రిజర్వేషన్లు ఉంటాయన్నారు. ఐక్యంగా ఉండి బలహీనవర్గాలు విజయం సాధించేలా కలిసి పని చేయాలని మంత్రి ప్రభాకర్ పిలుపునిచ్చారు.



తనతో పాటు వీహెచ్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వంటి అనేక మంది కాంగ్రెస్ నాయకులు వారసత్వ రాజకీయాల నుంచి కాకుండా క్షేత్రస్థాయి రాజకీయాల నుంచి వచ్చారని, క్షేత్రస్థాయిలో పోరాటాలు చేస్తేనే రాజకీయంగా ఎదుగుతామన్నారు. నిబద్ధతతో రాజకీయాల్లో కష్టపడితే ఉన్న స్థానాలకు చేరవచ్చన్నారు. రాజకీయాల్లో ఎవరూ కుర్చీ వేయరని, మన హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పార్టీలో సరైన ప్రాధాన్యత దక్కేలా మహేశ్‌కుమార్ గౌడ్ మార్గదర్శకత్వం వహించాలని, వారి వెంట తాము ఉంటామన్నారు.



# మాపై దాడులు చేస్తున్నారు

- **మేము తిరగబడితే యుద్ధమే**
- **నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది**
- **కాంగ్రెస్ నాయకులకు కింది స్థాయి పోలీసుల సహకారం**
- **డీజీపీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు**

**వారధి, స్టేట్ బ్యూరో:**

వీపు చింతపండు అయితదని సీఎం రేవంత్ అంటున్నారు. నాలుక మంచిగుంటే వీపు మంచిగుంటుంది.. మేము తిరగబడితే ముఖ్యమంత్రి వీపే చింతపండు అవుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులపై దాడులు జరుగుతున్నాయని ఇందులో కిందిస్థాయి పోలీసుల పాత్ర ఉందని ఆరోపిస్తూ డీజీపీ జితేందర్‌కు గురువారం ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద గౌడ్, సంజయ్ కుమార్, వేముల ప్రశాంత్ రెడ్డితో కలిసి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ నేతలతో కలిసి పోలీసులు ఈ దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నోరు మంచిదైతే ఊరు మంచిది అవుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల పై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిల్లర దాడులకు భయపడబోమని స్పష్టం చేశారు. మాది ఉద్యమ పార్టీ అని, ఎన్నో దాడులు ఎదుర్కొన్నామని అన్నారు. సీఎం నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు.

సూర్యాపేట తిరుమలగిరిలో, ఖమ్మం జిల్లాలో, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంపు కార్యాలయం పై, కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారని మండిపడ్డారు. కౌశిక్ ఇంటిపై దాడి ఘటనలో ఏసీపీ, సీఐ పాత్ర ఉన్నదని ఆరోపించారు. పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోందని, ప్రతిష్ట దిగజారుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల పుట్టిన రోజు వేడుకలను పోలీస్ స్టేషన్‌లో జరుపుతున్నారని ధ్వజమెత్తారు. పోలీసుల గౌరవాన్ని కాపాడుకోవాలని డీజీపీని కలిసి కోరామన్నారు. రాష్ట్ర సీఎంకు సోయి లేదు.. వేదిక ఏదని చూడకుండా బజారు భాష వాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడి పిల్లల దగ్గర నుంచి గాంధీ భవన్ కార్యక్రమం దాకా ఎక్కడ పడితే అక్కడ కేసీఆర్‌ను తిట్టడానికే సీఎం కు సరిపోతుందని ఆరోపించారు. రేవంత్ వ్యవహారం సీఎం స్థాయి కి తగ్గట్టు లేదన్నారు. ఆయన ప్రవర్తన, వాడుతున్న భాషతోనే రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పై కేసీఆర్ చెందుతున్న ఆందోళనను డీజీపీ దృష్టికి తెచ్చామని, ఇప్పటికైనా పోలీసులు నిష్పక్షపాతంగా పని చేయాలని కోరారు.



# విద్యుత్ చార్జీలు పెంచండి..

**టీజీఈఆర్సీకి డిస్కమ్‌ల నివేదిక**

**రూ.1200 కోట్ల ఆదాయమే లక్ష్యం**

**వారధి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కమ్‌లు) ప్రతిపాదించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024 25) వార్షిక ఆదాయ అవసరాల నివేదిక (ఏఆర్ఆర్)ను బుధవారం అర్ధరాత్రి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (టీజీఈఆర్సీ)కి సమర్పించాయి. మూడు కేటగిరీల్లో చార్జీలను సవరించాలని డిస్కమ్‌లు ప్రతిపాదించాయి. సిఫార్సులను రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) ఆమోదించినట్లయితే.. లోటును భర్తీ చేసేందుకు రూ.1200 కోట్ల ఆదాయం వస్తుందని డిస్కమ్‌లు అంచనా వేస్తున్నాయి.

ప్రస్తుతం గృహ వినియోగదారులు వినియోగించే విద్యుత్ నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్‌కు రూ.10 ఫిక్స్‌డ్ చార్జీగా వసూలు చేస్తున్నారు. దీనిని రూ.50కి పెంచేందుకు అనుమతించాలని డిస్కమ్‌లు కోరాయి. విద్యుత్ చార్జీలను మాత్రం యథాతథంగా కొనసాగించాలని డిస్కమ్‌లు ప్రతిపాదించాయి. చార్జీల సవరణల ప్రతిపాదనలపై రాష్ట్రంలో కనీసం మూడు చోట్ల ప్రజల సమక్షంలో పబ్లిక్ హియరింగ్‌లు నిర్వహించిన తర్వాత ఈఆర్సీ తుది నిర్ణయం ప్రకటిస్తుంది. ఆ తర్వాతే చార్జీల సవరణ అమలులోకి వస్తుంది. ఈ మొత్తం ప్రక్రియకు 90 రోజులు పడుతుందని అధికారులు చెబుతున్నారు.

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (టీజీఎస్పీడీసీఎల్), నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (టీజీఎన్పీడీసీఎల్) ఈ ఏడాది తమ ఆదాయ వ్యయాల మధ్య రూ.14,222 కోట్ల లోటును అంచనా వేసింది. ఇందులో ఎస్పీడీసీఎల్ వాటా రూ.8093 కోట్లు కాగా, ఎన్పీడీసీఎల్ వాటా రూ.4929 కోట్లు. ఈ మొత్తంలో రూ. 13,022 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ద్వారా అందించాలని కోరింది. మిగిలిన రూ.1200కోట్ల లోటును భర్తీ చేసేందుకు ఛార్జీల సవరణకు ప్రతిపాదనలు ఇస్తున్నట్లు డిస్కమ్ లు తెలిపాయి. ఇందుకు తమ వార్షిక ఆదాయ అవసరాల నివేదిక, టారిఫ్ ప్రతిపాదనలను ఈఆర్సీకి సమర్పించాయి.

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్



## వి ఎస్ టీ ప్లై ఓవర్ మీద డేంజర్ రైడింగ్

- రాంనగర్ ఫ్లైఓవర్ పై బైక్ స్టంట్ లు
- వాహనదారులకు వణుకు పుట్టిస్తున్న రైడర్స్

**వారధి న్యూస్ హైదరాబాద్ :** హైదరాబాద్ లో అత్యంత ఎత్తున వి ఎస్ టీ ప్లై ఓవర్ మీద అక్క తాయిలు హల్ చల్ బైక్ తో చేస్తున్నారు. బైక్ తో ప్రమాదకరం గా స్టంట్ లు చేస్తూ ఇతర వాహనదారులను భయపెట్టితున్నారు. బైక్ నెంబర్ ప్లేట్ లేని వాహనాల తో పలురువు యువత రాష్ డ్రైవింగ్ చేశారు. ఒకే టైర్ మీద బైక్ నడుపు పోటీ పడ్డారు. ఈ వీడియో వైరల్ అవుతుంది . ఏదైనా ప్రమాదం జరుగుతూ ఎవరి బాధ్యతలని వాహనదారులు నిర్వహిస్తున్నారు. సిటీ పోలీస్ లు ఇటువంటి వారి పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ ఇంట విషాదం

- ఎమ్మెల్యే శ్రీ గణేష్ అక్క గుండెపోటుతో మృతి



**వారధి న్యూస్, హైదరాబాద్ :** బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే శ్రీగణేష్ పెద్ద అక్క విజయకుమారి గుండె పోటుతో మరణించింది. కార్ఖానా లోని బంధువుల ఇంటికి వెళ్ళి వస్తున్న సమయంలో ఘటన చోటు చేసుకుంది.తిరుమలగిరిలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకువెళగా డాక్టర్లు చనిపోయినట్టు నిర్ధారించారు.ఈ దుర్ఘటనతో తుకారాంగేట్ లోని ఎమ్మెల్యే నివాసంలో విషాద చాలు అల్ముకున్నాయి . ఎమ్మెల్యే శ్రీగణేష్ తల్లీ తండ్రులకు 8 మంది సంతానం కాగా ఇద్దరు అక్కలు , నలుగురు అన్నలు ఒక తమ్ముడు, పెద్ద అన్న తాజన్నా 2015లో చనిపోయారు.ఇప్పుడు పెద్ద అక్క విజయకుమారి చనిపోయారు . విజయకుమారి బౌతికగాయనికి పలువురు రాజకీయనా నాయకులు , కాంగ్రెస్ శ్రేణులు నివాళు అర్పించారు. అనంతరం మెటుగుడ్డలోని st.ఆంథోనీ చర్చ్ లో ప్రార్ధనలు జరిపి, బోయ్ గూడాలోని క్యాథలిక్ సీమెట్రీలో అంతక్రియలు నిర్వహించారు.



## అంత్య క్రియలకు ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** జడ్చర్ల రాజాపూర్ మండల పరిధిలో ని చిన్నవిల్లి గ్రామపంచాయతీలో చర్లపల్లి యాదయ్య 58 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డికి తెలుపగా ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపి యువసేన సభ్యుల ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ రాజాపూర్ మండల్ ఉపాధ్యక్షులు అచ్చుత్ రెడ్డి. విజయ్ నరేష్ చంద్రయ్య శ్రీను కుమార్ జగన్ వెంకటయ్య మల్లయ్య రాములు గ్రామస్తులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ గా బెక్కరి అనిత ప్రమాణ శ్రీకారం



**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** మహబూబ్ నగర్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గా మహబూబ్ నగర్ న్యూ గంజ్ మార్కెట్ యార్డ్ లో జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకురాలు బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో నూతన పాలకవర్గం ప్రమాణస్వీకార మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎక్సైజ్ మరియు టూరిజం సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో కలసి పాల్గొన్న 'తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీ, ఎమ్మెల్యే ల సమక్షంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా అనిత మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ గా పెద్ద విజయ్ తో పాటు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన సభ్యులకు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



# కీచక ఆర్.ఎం.పి సమీర్ అరాచకాలు అరికట్టాలి

- న్యూ లైఫ్ ఆసుపత్రిని సీజ్ చేయాలని ధర్నా
- కీచక ఆర్ఎంపిని ఫోక్సో కింద అరెస్టు చేయాలి
- ఆస్పత్రిని సీజ్ చేసి సమగ్ర దర్యాప్తు జరపాలి
- ఆ నలుగురు కీచకులు ఎవరో బహిర్గతం చేయాలి




**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** కీచక ఆర్.ఎం.పి సమీర్ అరాచకాలను అరికట్టి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలనీ బాధిత మహిళ స్వప్న నాగర్ కర్నూల్ సీఐ డిఎం అండ్ హెచ్ ఓ కు ఫిర్యాదు చేశారు. గురువారం బాధిత మహిళలకు ప్రజా సంఘాలు,మహిళలు, మహిళా సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఘటన గురువారం జరిగిన ఇప్పటివరకు నిందితుడు సమీర్ ను అరెస్టు చేయకపోవడం పట్ల మహిళలు ఆసుపత్రి ముందు రోడ్డుపై బైఠాయించి భారీ రాస్తారోకో నిర్వహించారు.పోలీసులు, డి ఎం హెచ్ ఓ, కలెక్టర్లకు ఫిర్యాదు అనంతరం. నిందితునికి శిక్ష పడే వరకు న్యాయపోరాటం చేస్తామని రెడ్డి సామాజిక నాయకులు హెచ్చరించారు.న్యూ లైఫ్ ఆస్పత్రి సీజ్ చేసే వరకు వెళ్లేది లేదంటూ భీష్మించి కూర్చున్న మహిళలకు పట్టణ మహిళలు ప్రజాసంఘాలు తమ సంపూర్ణ సంఘీభావం తెలిపారు.ఆస్పత్రిలో చికిత్స కోసం వచ్చిన మహిళా పట్ల దురుసుగా ప్రవర్తించి డాక్టర్ల గౌరవానికి మచ్చ తెచ్చారని వారు విమర్శలు వ్యక్తం చేశారు. తాడూరు మండలం యత్మతాపూర్ గ్రామానికి చెందిన స్వప్న గురువారం జ్వరం వస్తే న్యూ లైఫ్ ఆసుపత్రికి వెళ్ళింది. అక్కడ ఆమెకు ఎదురైన ఘటన చూస్తే మనకు ఆశ్చర్యం కలగక మానదు. ఎంబిబిఎస్ లేవల్లో యాక్షన్ చేసే ఆర్ఎంపీ డాక్టర్ సమీర్ బాధిత అమ్మాయిని పట్టుకొని నీకు పెళ్లి అయ్యిందా పిల్లలు ఎంతమంది నీకు పిల్లలు కావడానికి మా దగ్గర అన్ని రకాల వసతులున్నాయంటూ చెప్పాడు. ఈ సందర్భంగా అమ్మాయి ఐవిఎఫ్ లేక చికిత్స చేస్తారా అని ప్రశ్నించింది. ఆ చికిత్సకు లక్షల్లో ఖర్చు అవుతుంది మా దగ్గర మిత్రులు ఉన్నారు. వారితో మీరు శారీరకంగా దగ్గరగా ఉంటే మీకు పిల్లలు పుట్టడం ఖాయం అంటూ చెప్పుకొచ్చారు. దీంతో బాధితురాలు స్వప్నతో పాటు వాళ్ళ అమ్మ ఆగ్రహం వ్యక్తం చేస్తూ దాడి చేసే అత పని చేసింది. కోపోద్రిక్తురాలై ఇంటికి వెళ్ళిపోయింది.. తన భర్తకు జరిగిన విషయం చెప్పి గురువారం జిల్లా కేంద్రానికి వచ్చి సీఐతోపాటు డిఎం అండ్ హెచ్ ఓ కు ఫిర్యాదు చేసింది. గౌరవప్రదమైన వైద్య వృత్తిలో పనిచేస్తూ ఇలాంటి అగౌరవపరమైన విధానాలకు పాల్పడం ఏమిటని అధికారులకు విన్నవించుకున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న నిందితులను వెంటనే శిక్షించి ఆసుపత్రిని మూసి వేయించి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైద్య పోలీసు అధికారులు స్పందిస్తూ కేసు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలీసులను కలిసిన వారిలో పాలమూరు రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్షులు దొడ్ల నారన్ రెడ్డి, సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి వెంకట్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విజేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బాల్ రెడ్డి, రెడ్డి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండకింది మాధవరెడ్డి సిపిఐ నాయకులు బిజెపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు




## బుద్ధారం గ్రామములో ఘనంగా జరిగిన పోషణ మాసం

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం బుద్ధారం గ్రామములో ఐ.సి.డి.ఎస్ మరియు ఐ. సి.ఐ. సి ఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రైతు వేదిక లో పోషణ మాసం కార్యక్రమము ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమము లో ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ ఎం. యాదమ్మ ముఖ్య అతిథి గా హాజరయ్యారు, ఏ. ఎన్. ఎమ్ సావిత్రి మరియు ఐ.సి.ఐ .సి.ఐ ఫౌండేషన్ ప్రతినిధి రవి కుమార్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని పోషణ మాసంలో భాగంగా గర్భిణీ స్త్రీలు,బాలింతలు మరియు కిశోర బాలికలకు సరైన పోషకాహారం పై అవగాహన కల్పించడం జరిగింది అదేవిదంగా గ్రామ గర్భిణీలకు సీమంతాలు , అన్న ప్రసానాలు చేయడం జరిగింది, పోషక విలువలు గల కూరగాయలు, పండ్లు, గుడ్లు పిండి వంటకాలు చిరు ధాన్యాలు ప్రదర్శించడం జరిగింది . ఈ కార్యక్రములో అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, ఆశ హెల్త్ వర్కర్లు, కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు అధిక మొత్తంలో పాల్గొన్నారు




## బోధన సిబ్బంది మెరిట్ జాబితా విడుదల

- 21న ధ్రువపత్రాల పరిశీలన
- డిఇఓ గోవిందరాజులు

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ :** నాగర్ కర్నూల్ జిల్లా లోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో గల బోధన సిబ్బంది ఖాళీల భర్తీ కోసం గత సంవత్సరం పరీక్షలు రాసి మెరిట్ జాబితాలో నుండి 1:3 నిష్పత్తి ప్రకారం ఎంపిక కాబడిన అభ్యర్థుల మెరిట్ జాబితాను https://deonagarkurnool.weebly.com అను వెబ్ సైట్ ద్వారా నేడు మెరిట్ జాబితాను విడుదల చేయడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యా శాఖ అధికారి ఎం గోవిందరాజులు గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.కావున అభ్యర్థులు ఈనెల 21వ తేదీ అనగా శనివారం ఉదయం 10 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ లోని డిఇఓ కార్యాలయం మొదటి అంతస్తు ఎఫ్ 14 రూమ్ నెంబర్ లో మెరిట్ జాబితాలోని 1:3 నిష్పత్తి ప్రాతిపదికన అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాల తో పాటు ఒక సెట్ జిరాక్స్ తో హాజరై తమతమ ఒరిజినల్ ధ్రువపత్రాలను పరిశీలన చేయించుకోవాలని ఆయన కోరారు.నాగర్ కర్నూల్ జిల్లా లోని 1 అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల (యు ఆర్ ఎస్) లో 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయని,20 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో బోధన సిబ్బంది 41 పోస్టులు ఖాళీగా ఉన్నాయని డిఈఓ తెలిపారు.ప్రత్యేక అధికారి, వివిధ సబ్జెక్టుల పీజీ సీఆర్టిలు మరియు వివిధ సబ్జెక్టుల సిఆర్టిలు, పిఈటిల వారిగా వున్న ఖాళీలను భర్తీ చేసేందుకు గత సంవత్సరం పరీక్షలు రాసి మెరిట్ జాబితాలో ఉన్న అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించి, జిల్లా కలెక్టర్ గారి ఆమోదంతో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు డిఇఓ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.



## పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు సముచిత న్యాయం చేస్తాం

- రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
- నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమించి కష్టపడిన ప్రతి కార్యకర్తకు నామినేటెడ్ పదవుల్లో సముచిత న్యాయం చేస్తామని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి లు అన్నారు గురువారంఅచ్చంపేట నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు మార్కెట్ కమిటీ చైర్మన్ గా అంతటి రజిత మల్లేష్, వైస్ చైర్మన్ గా వెంకటయ్య ముదిరాజ్ లతోపాటు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ అన్ని సామాజిక సమీకరణాలను చూసుకొని కమిటీని నియమించడం జరిగిందన్నారు. కష్టపడి పని చేసిన కార్యకర్తలందరికీ కూడా రాబోయే రోజుల్లో భవిష్యత్తు ఉంటుంది అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ యాడ్ లో రైతులకు ఎక్కడ కూడా మార్కట్ లో ఇబ్బంది కలగకుండా చూడడానికి మార్కెటింగ్ అధికారులు చైర్మన్ కృషి చేయాలన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ మార్కెట్ కు సంబంధించిన టువంటి అన్ని రకాల అభివృద్ధి పనులకు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పనులు పూర్తి చేపిస్తాను హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ కూచిపూడి దామోదర్ రెడ్డి ఒ సేయ్ మార్కెట్ అధికారులు సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు రైతులు మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు

## 21న రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి

- ఓయూ జేఏసీ నాయకుడు
- ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సాగబోయిన పాపారావు



**వారధి న్యూస్, హైదరాబాద్ :** జైనూర్‌మండలం లో ఆదివాసీ మహిళా మెస్రం నీలాభాయి పైన ఆటో డ్రైవర్ ముగ్గుమ్ అనే వ్యక్తి లైంగిక అత్యాచారం, హత్యాయత్నానిఖండిస్తూ బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘటనకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, అనుబంధ సంఘాలైన ఆదివాసీ మహిళ సంఘం, ఆదివాసీ రైతు సంఘం,ఆదివాసీ విద్యార్థి సంఘం, ఆదివాసీ ఉద్యోగుల సంఘం, ఆదివాసీ యువసేన ఆధ్వర్యంలో ఈ నెల 21న రాష్ట్ర బంద్‌కు పిలుపునివ్వడంజరిగిందని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సాగబోయిన పాపారావు ఒక ప్రకటనలోపేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజ నేతర వలసవాదులు షెడ్యూల్ ఏరియా ఆదివాసుల హక్కులు,చట్టాలను ఉల్లంగించి స్థానిక ఆదివాసులపై దాడులు,దౌర్జన్యాలు మహిళలపై అగస్యాలకు పాల్పడుతున్న అధికార యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం కళ్లు మూసుకొని ఉండటం దారుణమన్నారు. ఏజెన్సీ ప్రాంత ఆదివాసులకు ప్రత్యేకమైన చట్టాలు, హక్కులను ఉల్లంఘిస్తూ ఆదివాసుల ఉనికికే ప్రమాదం ఏర్పడే విధంగా వ్యవహరిస్తున్న వలస వాదులకు వత్తాసు పలుకుతున్న ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం అమాయక ఆదివాసులను బలి పశువులను చేస్తున్నారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి హక్కులు, చట్టాలు , పెసా గ్రామసభ లను పకడ్బందీగా అమలు చేసి మా ఊళ్లో మా రాజ్యం కొనసాగేలా అధికారులు, రాజకీయ నాయకులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో నీ ఏజెన్సీ ప్రాంతాన్ని మరో మణిపూర్ గా మారక ముందే రాష్ట్ర ప్రభుత్వం, 5వ షెడ్యూల్డ్ ప్రాంతం ప్రత్యేక పాలన అధికారి రాష్ట్ర గవర్నర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీ మహిళకు జరిగిన అన్యాయానికి మద్దతు గా తలపెట్టిన బంద్ విజయవంతం కోసం విశ్వవిద్యాలయాలు, వ్యాపార వాణిజ్య సంస్థలు, అన్ని రకాల వ్యాపార సముదాయాలు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు బంద్‌కు సహకరించాలని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సాగబోయిన పాపారావు పిలుపునిచ్చారు.



## టి పి సి సి ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను కలసిన గౌడ సంఘం నాయకులు

**వారధి న్యూస్, పెబ్బేరు:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు గా బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియమితులైన సందర్భంగా వనపర్తి జిల్లా గౌడసంఘం ల జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ గాంధీభవన్ లో కలసి ఘనంగా సన్మానం చేయటం చేశారు. సందర్భంగా వారు మాట్లడుతూ గౌడా కులానికి చెందిన మహేష్‌కుమార్ గౌడ్ జాతీయ పార్టీ లో రాష్ట్ర అధ్యక్షుడు కావడం సంతోష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా గౌడసంఘం ల జేఏసీ చైర్మన్ ఎస్.రామన్ గౌడ్, నాయకులు జి.శివశంకర్ గౌడ్, కే. బస్వరాజు గౌడ్, దాసరి రాములు తదితరులు పాల్గొన్నారు




## విద్యార్థులు పట్టుదలతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు

- ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి
- బి రవి కుమార్

**వారధి న్యూస్, వనపర్తి:**విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. రవికుమార్ అన్నారు. గురువారం వనపర్తి లోని తెలంగాణ మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలలో లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై, విద్యతో పాటు దేశ భక్తి, సేవ భావాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. వివేకానందుని లాంటి మహనీయుల నుండి స్ఫూర్తి పొందాలని, హక్కులతో పాటు బాధ్యతలను నిర్వహించే తీరు యువతకు అవసరమని అన్నారు. సమాజ హితమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు.చిన్న వయసులోనే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను సన్మార్గంలో నడిపించాలన్న బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఈ సదస్సులో మహిళా చట్టాలు, సైబర్ నేరాలు, వినియోగదారుల హక్కులు వంటి అంశాలపై న్యాయవాదులు వివరించారు. సదస్సులో డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య, న్యాయవాదులు శ్రీదేవి, న్యాయవాద సంఘం వైస్ ప్రెసిడెంట్ డి. కృష్ణయ్య, న్యాయవాది నరేందర్ బాబు, తెలంగాణ మైనార్టీ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హవిలా రాణి, మైనార్టీ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వారధి న్యూస్, వనపర్తి:**రాష్ట్రంలో రైతులు రుణమాఫీ విషయంలో ప్రశ్నిస్తే వారిని అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పై విమర్శలు గుప్పించారు."రాష్ట్రంలో ఇప్పటివరకు కేవలం రూ.లక్ష 99,999 మాత్రమే రుణమాఫీ చేశారు. అసలు రూ.2 లక్షల రుణమాఫీ చేయలేదని" అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీ పూర్తయిందని ప్రకటించారని, ఇది పూర్తి అవాస్తవమని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారని, అంతకు మించి వడ్డీ కట్టే పరిస్థితి రైతులపై పడిందని ఆయన అన్నారు. "రాజకీయ ఫయిదా కోసం ముఖ్యమంత్రి పిల్లికి చెలగాటం ఆడుతున్నారని, రైతుల జీవన పరిస్థితి ప్రాణ సంకటంగా మారిందని" తీవ్ర విమర్శలు చేశారు.రైతుల గొంతు వినిపించకుండా వారిని అరెస్టు చేయడం, ప్రజాభవన్‌లో వినతిపత్రం ఇవ్వకూడదని నిరాకరించడం ప్రజా వ్యతిరేక చర్య అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.





# సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ

- **గురుకుల పాఠశాలలో నెలకున్న సమస్యల పరిష్కారానికి కృషి**
- **ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలిన**

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో ముఖ్యంగా త్రాగునీరు, వర్షపు నీటి నిలువ, మరుగుదొడ్లు, అండర్ డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి కావలసిన నిధులను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో అంచనాలను రూపొందించి నివేదికలను పంపించాలని కలెక్టర్ ప్రిన్సిపల్ కు సూచించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి వీలైనంత త్వరగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బోధన లో నూతన పద్ధతుల అవలంబించాలని ,బోధనోపకరణాలను ఉపయోగించి విద్యార్థులకు బోధిస్తే విద్యార్థులు సులువుగా అర్థం చేసుకుంటారని,బోధన ఉపకరణాలను బోధనలో ఉపయోగించడం వల్ల విద్యార్థి తను చదువుకున్న అంశాన్ని దీర్ఘకాలం పాటు జ్ఞాపకం ఉంచుకుంటారని ఉపాధ్యాయులకు సూచించారు . ఈ సందర్భంగా విద్యార్థులకు బోధించిన పాఠ్యాంశాలలోని విషయాలను విద్యార్థులను అడిగి వారి మేధాశక్తిని పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్టాక్ రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు .విద్యార్థుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థానంలో రాణించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం వెల్దండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న విద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఏ మందులు కొరత ఉన్నాయో ముందుగానే తెలపాలని, రాష్ట్రస్థాయిలో మాట్లాడి మందులను తెప్పిస్తామని తెలిపారు.వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు కలెక్టర్ వెంట వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్ తదితరులు ఉన్నారు.




## నూతన ఎస్సైకి సిపిఎం నాయకుల సన్మానం

**వారధి న్యూస్, వీపనగండ్ల:** సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన ఎస్సైగా నియమితురాలైన రాణి మేడం గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఆమెకు మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డి. బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎం. కృష్ణయ్య, మండల నాయకులు రవి ప్రసాద్, సిహెచ్. వెంకటయ్య, వి. కృష్ణయ్య, ఈశ్వర్, వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్

**వారధి న్యూస్, వనపర్తి:**తెలంగాణ ఆర్టీసీలో స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 97 డిపోల ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గురువారం డిమాండ్స్ డే నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వనపర్తి డిపో వద్ద యస్ బ్లూ యు, సి ఐ టి యు డిపో కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది, ఇందులో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిపో సహాయ కార్యదర్శి బి. కృష్ణయ్య మాట్లాడుతూ, ఆర్టీసీకి ప్రభుత్వం నిధులు అందించి 3000 క్రొత్త బస్సులను కొనుగోలు చేయాలని, ఆర్టీసీకి నెలకు ₹430 కోట్లు రీఎంబర్స్ చేయాలని డిమాండ్ చేశారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల రూట్ సర్వే చేసి సరైన రన్నింగ్ టైమ్ ఇవ్వాలని సూచించారు.ఇక, రాష్ట్రవ్యాప్తంగా డిపోల్లో ఖాళీలను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయాలని, డ్రైవర్, కండక్టర్లకు ప్రస్తుతం ఇచ్చే లటిమ్స్ (టూల్స్) టెక్నాలజీకి అనుగుణంగా మార్పులు చేయాలని కోరారు.మహాలక్ష్మి పథకం కింద తనిఖీల్లో వచ్చిన అన్యాయ కేసులను కార్మికులకు సానుభూతితో పరిష్కరించాలని, కార్మికోద్యమంపై విధించిన అంక్షలను ఎత్తివేసి ఆర్టీసీలో ఎన్నికలు జరపాలని కోరారు. పీ.ఎఫ్., యస్.బి.టి., యస్.ఆర్.బి.యస్. ట్రస్టులకు బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్‌ను నియమించాలని, సి.సి.యస్. డెలిగేట్స్ కోసం ఎన్నికలు జరపడానికి అనుమతించాలని డిమాండ్ చేశారు.డ్రైవర్‌లు, కండక్టర్‌లపై డిపోల్లో వస్తున్న వేధింపులు, లీవుల నిరాకరణ, బస్సుల్లో జరుగుతున్న దాడులను అరికట్టాలని, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సేవలను అందించాల్సిన అవసరాన్ని గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జెమిలి ఎన్నికలపై ప్రతిపక్షాల రాదంతం తగదు

- **మున్నూరు రవీందర్**



**వారధి న్యూస్, వనపర్తి :**భారతదేశంలో "వన్ నేషన్ వన్ ఎలక్షన్" విధానం దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మరియు వనపర్తి సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ అన్నారు. గౌతమ్ న్యూస్ నెట్వర్క్ ఇన్‌చార్జ్‌తో ముచ్చటిస్తూ పలు అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు." వన్ నేషన్ వన్ ఎలక్షన్" దేశ భవిష్యత్తుకు పునాది కాబోతుందని, ఇది ఆర్థిక సంక్షోభాన్ని తగ్గించి, దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తుందని రవీందర్ అభిప్రాయపడ్డారు. పది సంవత్సరాలుగా ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలో దేశం సురక్షితంగా ఉండటంతో పాటు అభివృద్ధి చెందిందని కొనియాడారు.తన ప్రసంగంలో, "ఒకేసారి ఎన్నికలు వస్తే ప్రతిపక్ష పార్టీలకు భయం వుండి, రాదంతం చేయడం తగదని" హితవు పలికారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ మాత్రమే కాదు, వన్ నేషన్ వన్ రేషన్, వన్ ఓటర్ లిస్ట్ వంటి మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు దేశం పునర్నిర్మాణంలో కీలకమని ఆయన పేర్కొన్నారు.ముమ్ముందు కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, దేశ ప్రజలు మోడీ నాయకత్వానికి మద్దతు తెలుపుతారని రవీందర్ ధీమా వ్యక్తం చేశారు.



## మృతుని కుటుంబానికి బి.ఆర్.ఎస్ అండ

**వారధి న్యూస్, వనపర్తి టౌన్:** మెట్టుపల్లీ 6వార్డుకు చెందిన రంగం నాగన్న అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషాదకర సంఘటనను వార్డు కౌన్సిలర్ కంచె రవి, పార్టీ అధ్యక్షుడు పి. రమేష్‌గౌడ్, మరియు జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ దృష్టికి తీసుకువచ్చారు.బి.ఆర్.ఎస్. నాయకులు, మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు రంగం నాగన్న పార్థీవ దేహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

అంతేగాక, కౌన్సిలర్ కంచె రవి మృతుడు రంగం నాగన్న కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



## శ్వేతారెడ్డికి ఘన నివాళులు అర్పించిన కె.టి.ఆర్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వారధి న్యూస్, జడ్చర్ల:** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి దశదిన క్రతువు గురువారం అవంచ గ్రామంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కె.టి.ఆర్) పాల్గొని శ్వేతారెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు.కె.టి.ఆర్ తో పాటు మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు ఆల.వేంకటేశ్వర రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని శ్వేతారెడ్డికి సంతాపం తెలిపారు.




## గంగారం పాఠశాలలో ఘనంగా హిందీ భాష వారోత్సవాలు

**వారధి న్యూస్, బిజినపల్లి:**మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హిందీ భాష వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. సెప్టెంబర్ 14 పురస్కరించుకొని గంగారం కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల హిందీ భాష పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గంగారం హిందీ పండితుడు కందుకూరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. సభాధ్యక్షులుగా కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ బాలకృష్ణ రెడ్డి వ్యవహరించారు. విద్యార్థులకు హిందీ భాష గొప్పతనం, దేవనాగరి లిపి, హిందీ భాష జాతీయ సమైక్యతను ఎలా పెంపొందిస్తుందో సీనియర్ ఉపాధ్యాయులు వివరించారు.విద్యార్థులు ఈ సందర్భంగా పాటలు, నృత్యాలు, నాటికలు ప్రదర్శించారు. హిందీ భాష సామాన్య ప్రజల భాషగా అందరికీ సులభంగా అర్థమయ్యే భాష అని ఉపాధ్యాయులు గుర్తు చేశారు. సీనియర్ ఉపాధ్యాయులు వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ తన కవిత్వం, ఆటపాటలతో విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, మహమ్మద్, రత్నశేఖర్, రాజప్ప, కొముఌయ్య, శ్రీకాంత్, యాకుబలి, లక్ష్మి నారాయణ, శ్రీనివాస్ చారి, ఇందుమతి, ఊర్మిళ, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రంగం నాగన్న కుటుంబానికి మేఘన్న అభయస్తం భరోసా

**వారధి న్యూస్, వనపర్తి:**వనపర్తి జిల్లా మెట్టుపల్లి 6వ వార్డుకు చెందిన రంగం నాగన్న అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. వారి కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తరఫున రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. నాగన్న కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ విషయాన్ని జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డికి తెలియజేయగా, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందించబడింది. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంగం కిష్టన్న, రంగం చిన్నకృష్ణ, రంగం మన్యం, సుగురు శాంతన్న, రెడ్యానాయక్, జయరాం నాయక్, రవీంద్ర నాయక్, రంగం బాలయ్య, ఎం. అంజి, నందిమల్ల అఖిల్ చంద్ర, సింగనమణి ఆంజనేయులు పాల్గొని మృతుడి పార్థీవ దేహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు .ఈ సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతులు, కార్మికులు, సాధారణ ప్రజల అండగా ఉంటుందని పార్టీ నాయకులు భరోసా ఇచ్చారు.



## విద్యార్థులు మిస్సింగ్ కేసు నందు పోలీసుల చాకచక్యం

**వారధి న్యూస్, నల్గొండ:** నల్గొండ జిల్లా దేవరకొండ మండలంలోని కొండ భీమనపల్లి పరిధిలోని ప్రభుత్వ మైనార్టీ గురుకుల పాఠశాలలో ముగ్గురు పదవ తరగతి విద్యార్థులు మిస్సింగ్ కేసు గురువారం చోటుచేసుకుంది. ఈ కేసు పరిష్కారానికి దేవరకొండ పోలీస్ శాఖ ప్రత్యేక శ్రద్ధతో పనిచేసింది.మంగళవారం రోజున పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు గోడ దూకి పారిపోయారు. విద్యార్థులు కళ్లు ప్యాకెట్లను కవర్లలో తీసుకురాగానే, స్టాఫ్ నర్స్ వారిని గమనించి, కళాశాల ప్రిన్సిపాల్‌కు సమాచారాన్ని ఇచ్చారు. ఆందోళనకు దిగిన విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు పాఠశాల వద్ద ఆందోళనలు చేపట్టారు.డీఎస్పీ గిరిబాబు ఆధ్వర్యంలో సీఐలు నరసింహులు, మల్లెపల్లి పర్యవేక్షణలో పోలీసులు శ్రద్ధగా పని చేసి, బుధవారం రాత్రి ముగ్గురు విద్యార్థులను వెతికి పట్టుకున్నారు. ఒక విద్యార్థి మాల్‌లో చికెన్ షాప్ దగ్గర 200 రూపాయలు తీసుకుపోయిన సమయంలో పోలీసుల చేత పట్టుబడ్డాడు.ఈ సందర్భంగా డీఎస్పీ గిరిబాబు మాట్లాడుతూ, విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూడాలని సూచించారు. కాగా, మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను కూడా వారికి తెలియని విషయాలను తెలియజేయాలని కోరారు.ఈ సంఘటనలో పోలీసుల ప్రతిభ మరియు చాకచక్యానికి డీఎస్పీ గిరిబాబు అభినందనలు తెలియజేశారు.

## విద్యుత్ నియంత్రణ సంఘం సలహా కమిటీ సభ్యుడిగా మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల ఎంపిక



**వారధి న్యూస్, మెదక్:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ సంఘం రాష్ట్ర సలహా కమిటీ సభ్యుడిగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు కమిషన్ ఉత్తర్వులు జారీ చేశారు. కమీషన్ చైర్మన్‌గా శ్రీరంగారావు ఉన్నారు. ఈ సలహా సంఘంలో వివిధ వర్గాల నుండి 15 మంది సభ్యులుంటారు. నోటిపై చేయబడిన సలహా సంఘ సభ్యుల పదవీకాలం మూడు సంవత్సరాల పాటు ఉంటుంది. శశిధర్ రెడ్డి ఈ కొత్త బాధ్యతతో రాష్ట్ర విద్యుత్ రంగంలో మరింత అభివృద్ధికి కృషి చేయాలని ఆశిస్తున్నారన్నది ఆయన అభిమానులు చెప్పారు.

## గాంధీ హాస్పిటల్ లో మరణాలపై సూపర్డెంట్ వివరణ

- **గాంధీ ఆస్పత్రి పై అపోవా నమ్మవద్దు డాక్టర్ రాజకుమారి**

**వారధి న్యూస్, హైదరాబాద్:** గాంధీ హాస్పిటల్ లో 48 మంది చనిపోయారన్న ఆరోపణ పై సూపర్డెంట్ డా. రాజకుమారి స్పందించారు. ఆగస్టు లో 32 మంది చనిపోయారు. గాంధీ ఆసుపత్రి కి హైరిస్కులో ఉన్న వారు చివరి క్షణాల్లో గాంధీ ఆసుపత్రికి వస్తున్నాడంతో మరణాలు సభవిస్తున్నాయిని వెల్లడించారు. కొన్ని నెలలు లో తక్కువ మరణాల శాతం కూడా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు ఎంతోగా సేవలందిస్తున్న గాంధీ ఆసుపత్రి పేరుగాంచింది. గాంధీ ఆస్పత్రిలో మంచి వైద్యం అందుతుందిని తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో సమర్ధవంతమైన వైద్యులు, అధ్యాపకులు ఉన్నారు. ప్రభుత్వ మందులు కూడా కొరత లేదని గాంధీ ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రాజకుమారి స్పష్టం చేశారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com




## అంజనేయులు కుటుంబానికి ల్యాబ్ టెక్నీషియన్‌ల ఆర్థిక సహాయం

**వారధి న్యూస్, నందిగామ:** నందిగామ మండలంలోని అంతిరెడ్డిగూడ గ్రామానికి చెందిన ఆంజనేయులు ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. అతనితో పాటు పనిచేసిన సహచర ల్యాబ్ టెక్నీషియన్లు మృతుని కుటుంబానికి అండగా నిలుస్తూ 51,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీఏ జిల్లా అధ్యక్షుడు వడ్ల అరవింద్, జిల్లెల్ల నవీన్ రెడ్డి, శ్రీకాంత్, గడ్డల రమేష్, ప్రసాద్, రాజేష్, వెంకటేష్, మధు, సురేష్, పురుషోత్తం, విశ్వకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## చిల్పకుంట్లలో బీఆర్ఎస్ అధ్యక్షుడిని పరామర్శించిన నాయకులు

**వారధి న్యూస్, నూతనకల్:** నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పులుసు లింగా మల్లయ్య ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ శుక్రవారం ఆయనను పరామర్శించారు.అలాగే, యువజన విభాగం నాయకులు బత్తుల రామచంద్రు భార్య రేణుక అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆమెను కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య, చుడి లింగారెడ్డి, బత్తుల విద్యాసాగర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బత్తుల విజయ్ కుమార్, కొంపెల్లి రామ్ రెడ్డి, మహేశ్, రేసు వెంకటేశ్వరులు తదితరులు పాల్గొన్నారు.




## గరిడేపల్లి అంగన్వాడి సెంటర్లో జాతీయ పోషణ మాసం ఉత్సవాలు

**వారధి న్యూస్, గరిడేపల్లి:** గరిడేపల్లి మండల కేంద్రంలోని గరిడేపల్లి ఒకటవ అంగన్వాడి సెంటర్లో జాతీయ పోషణ మాసం ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పాల్గొని, తల్లిదండ్రులకు అనుబంధ పోషకాహారం మరియు అంగన్వాడీ సెంటర్లో నిర్వహించిన పూర్వప్రాథమిక విద్యా కార్యక్రమాల గురించి వివరించారు.కలెక్టర్ గారు మాట్లాడుతూ, "ఇవన్నీ పిల్లల మేధోశక్తిని పెంచేందుకు సహాయపడతాయి" అని చెప్పారు. గర్భవతులు మంచి ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా పుడతారని, అందుకనే అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తల సేవలను ఉపయోగించుకోవాలని ఆయన ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా సామూహిక అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం నిర్వహించబడింది. ఆయన ఏర్పాటు చేసిన పోషకాహార వంటకాల స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో తహసిల్దార్ కవిత, ఎంపీడీవో ఆర్.సరోజ, సిడిపిఓ వెంకటలక్ష్మి, డాక్టర్ నరేష్, ఎంఈఓ చత్ర నాయక్, గరిడేపల్లి సూపర్వైజర్ రేవతి, కె వి కె శాస్త్రవేత్త సునందిని, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ రాజేష్, అంగన్వాడీ టీచర్స్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వలిగొండలో మినీ స్టేడియం ఏర్పాటు కోసం టీం యూత్ సభ్యుల వినతి

**వారధి న్యూస్, వలిగొండ:** వలిగొండ మండలంలో క్రీడాకారుల సౌకర్యార్థం మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ, మన టీం యూత్ సభ్యులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా వారు మండలంలో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులకు మినీ స్టేడియం ఏర్పాటవ్వడంతో మంచి అవకాశాలు ఉంటాయని, ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగాల్లో అవకాశాలు దక్కుతాయని అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి, మినీ స్టేడియం ఏర్పాటు చేయడాన్ని అంగీకరించారు.ఈ కార్యక్రమంలో గరిసె రవి, బత్తిని సైదులు, గంగాపురం సతీష్, డోగిపర్తి సంతోష్, బత్తిని వరుణ్, బల్గూరి నరేష్ రెడ్డి, గజ్జల అమరేందర్, బొమ్మగాని మహేష్, బత్తిని నగేష్, మన్నెం ప్రకాష్, బుగ్గ ఉదయ్, బత్తిని అరుణ్, దంతూరి అరుణ్, కుందారపు శివ, గుండాల సాయి తదితరులు పాల్గొన్నారు.






## మహాలక్ష్మి పథకంలో గ్యాస్ సిలిండర్ల పంపిణీ

**వారధి న్యూస్, వికారాబాద్:** బషీరాబాద్, యలాల మండల ఎంపీడీవో కార్యాలయాలలో మహాలక్ష్మి పథకంలో భాగంగా, గురువారం రూ.500/ సబ్సిడీతో గ్యాస్ సిలిండర్లు పొందుతున్న లబ్దిదారులకు గుర్తింపు పత్రాలను తాండూరు ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మా నాయకుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు" అని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఎంత ప్రచారం చేసినా, ఆరు గ్యారెంటీల అమలు మాకు లక్ష్యమని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం, పావలా వడ్డీ రుణాలు పునః ప్రారంభించడం వంటి చర్యలను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. మహిళ సంఘాలకు 20 లక్షల రూపాయల మంజూరుతో పాటు, ఆర్థిక బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, పార్టీ నేతలు, అధికారులు, మహిళ సమాఖ్య సభ్యులు మరియు లబ్దిదారులు పాల్గొన్నారు.




## యూనియన్ బ్యాంక్ ఉద్యోగుల ఆందోళన

**వారధి న్యూస్, హైదరాబాద్ :** సికింద్రాబాద్ యూనియన్ బ్యాంక్ జోనల్ కార్యాలయం ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. తమ పై బ్యాంకు యజమాన్యం తీవ్ర ఒత్తిడి చేస్తు తమను వేధిస్తున్నారని నిరసన చేపట్టామని తెలిపారు. మేనేజ్ మెంట్ తీసుకునే తప్పుడు నిర్ణయాలు ఇబ్బంది పెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమ సమస్యలను పరిష్కరించకపోతే ఈ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని బ్యాంక్ యూనియన్ నాయకులు హెచ్చరించారు.



## అక్రమ నిర్మాణాల కూల్చివేత

**వారధి న్యూస్, మంచిర్యాల :** నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా నిర్మించిన ఐదు అంతస్తుల భవనాన్ని మున్సిపాలిటీ అధికారులు గురువారం కూల్చివేశారు. సర్వే నంబర్ 42లో నిర్మాణం తీసుకున్న ఈ భవనానికి సంబంధించి మున్సిపల్ పర్మిషన్ పొందిన సర్వే నంబర్ 40 ఆధారంగా చర్యలు తీసుకోవడం జరిగింది.2022 నుంచి ఇప్పటివరకు జారీ చేసిన నోటీసుల నేపథ్యంలో, మున్సిపల్ అధికారులు తాజాగా మరోసారి ముందస్తు నోటీసులు అందించారు. సిబ్బంది స్పందించిన తర్వాత, ఖాళీ చేసి జేసీబీలతో భవనాన్ని కూల్చివేయడం జరిగింది.



## బీజేపీ నాయకుడు మృతికి సంతాపం

- బిజెపి పార్టీ డివిజన్ అధ్యక్షుడు అశోక్ గుండె పోటుతో మృతి

**వారధి న్యూస్, హైదరాబాద్:** సికింద్రాబాద్ మోండా మార్కెట్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు అశోక్ బుధవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న ఏమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం టకారా బస్తీలోని వారి నివాసానికి వెళ్లి అశోక్ పార్థీవ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి ని తెలిపారు. ఏమ్మెల్యే తో పాటు మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, మోండా డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు రాములు, కిషోర్, మహేష్ యాదవ్, చందు తదితరులు ఉన్నారు.



## స్వచ్ఛతా హీ సేవా" ఉద్యమం ప్రజల్లో శుభ్రతపై అవగాహన కల్పించి

- డిప్యూటీ మేయర్ శ్రీమతి మేతే శ్రీలత శోభన్ రెడ్డి

**వారధి న్యూస్,హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి మనికేశ్వర్ నగర్ లో ఈ ఏఫ్ ఎల్ యూనివర్సిటీ నిర్వహించిన "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమంలో పాల్గొన్నారు."స్వచ్ఛతా హీ సేవా" ఉద్యమం ప్రధానంగా ప్రజల్లో శుభ్రత పై అవగాహన కల్పించి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్రను గుర్తు చేస్తోంది తెలిపారు . ఈ కార్యక్రమం ద్వారా పౌరులందరికీ తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచడం, వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ఎంత ముఖ్యమో తెలియజేయబడుతోంది అన్నారు .ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలతా శోభన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఉద్యమం మన సమాజానికి ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ దానిలో భాగస్వాములు కావాలని కోరారు.



## ట్రాఫిక్ నియమాల అవగాహన కార్యక్రమం

**వారధి న్యూస్, గండిపేట్:** సైబరాబాద్ పోలీస్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ అధికారులు గురువారం నార్సింగి గవర్నమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమనిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ అధికారులు వి.రాఘవేందర్, ఏ.నవీన్ చారి, మల్లేశ్వరరావు, జి.మల్లేశ్వర్, మస్తాన్‌లు పాల్గొన్నారు. సోసైటీ ఫర్ సైబర్ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు నీతా వద్దేరే, వీర సాకేత్, అందె లక్ష్మణ్ రావు, దిలీప్ కక్కడ్ వారి సహకారంతో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు వీడియో ద్వారా వివరించారు.విద్యార్థులకు వాహనాలు నడపవద్దని, ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించకుండా పాటించడానికి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ

**వారధి న్యూస్, ఆలేరు:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14, 17 పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు గురువారం మున్సిపల్ చైర్మన్ క్రీడా దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, క్రీడాకారులు మంచి క్రీడా నైపుణ్యం ప్రదర్శించి పట్టణానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, సీనియర్ క్రీడాకారులు దయ్యాల సంపత్, వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య, గడసంతుల మధుసూదన్, మాదాని జోసెఫ్, గణతంతుల భాస్కర్, సందీప్, శివ, రాము, శేఖర్ మరియు ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

## పోలీసుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సమయంలో గుండెపోటుతో మరణించిన ఏఎస్సై చీమా, మరియు చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో మరణించిన ఏఎస్సై శ్రీనివాసరావు కుటుంబాలకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం చెక్కుల రూపంలో భద్రతా సంక్షేమ నిధి నుండి ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, పోలీస్ శాఖలో పనిచేస్తున్న అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉండటానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం తరఫున మరణించిన వారి కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** పట్టణంలోని పాత బస్టాండ్ లో గల యశోద కేర్ హాస్పిటల్ మరియు లైన్స్ క్లబ్ నారాయణపేట వారి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేది శుక్రవారం పాత గంజ్ లోగల యశోద కేర్ హాస్పిటలో ఉదయం 10గంటలనుండి సాయంత్రం 4గంటల వరకు మహిళ మరియు యువతుల ఆరోగ్య సమష్యల పై నిర్వహించే ఉచిత మెగా వైద్య శిభిరాన్ని మహిళలు యువతులు సద్వినియోగం చేసువాలని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు ప్రీ తిరెడ్డిలు అన్నారు ఈశిభిరంలో గర్భధారణ సమస్యలు హార్మోన్ల అసమతుల్యత లైంగిక ఆరోగ్య సమస్యలు ఎండోమెట్రోసిస్ సంబంధిత వ్యాధులకు ఉచిత చికిత్సతో పాటు ల్యాబ్ పరీక్షలు స్కానింగ్ లు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేస్తామనితెలిపారు లైన్స్ క్లబ్ సభ్యులు ఎం జనార్ధన్ రవి గౌడ్ బాలాజీ కన్న జగదీష్ కృష్ణ మూర్తి హాస్పిటల్ సిబ్బంది సురేష్ వెంకటేష్ విమల పాల్గొన్నారు

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



# పాఠశాల తరగతి గదిలో తాచుపాము

- **విద్యార్థులకు ఉపాధ్యాయులకు తప్పిన పెను ప్రమాదం**

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** అచ్చంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) సాయి నగర్ తరగతి గదిలో తాచుపాము చేరి విద్యార్థులను ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేసింది., గురువారం ఉదయం 8 గంటల సమయంలో పాఠశాల ప్రాంగణం నుండి అటెండర్ చూస్తుండగా పాము తరగతి గదిలోకి ప్రవేశించింది విద్యార్థులు అప్పుడు తరగతి గదులలో లేరు. విద్యార్థుల తరగతిగనిధిలో వదిలిపెట్టిన పుస్తకాల మధ్యన చేరి చాలా సమయం వరకు భయపెట్టింది తొమ్మిది గంటల సమయంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రార్థన అనంతరం తరగతిలోకి అతి జాగ్రత్తగా ప్రయాణించి బెంచిలను కుర్చీలను పక్కకు జరిపించి చూడగా పుస్తకాల మధ్యన తాచుపాము చుట్టగా చుట్టుకొని ఉంది అతి జాగ్రత్తగా ఉపాధ్యాయులు కర్రలతో కొట్టడం జరిగింది. కొట్టే సమయంలో కర్ర విరిగి చిన్నదిగా మారడంతో పాము ఎదురుదాడి శేష ప్రమాదం నుంచి ఉపాధ్యాయులు తప్పించుకొని చివరకు పామును చంపి బయట పడవేయడంతో విద్యార్థులకు ఉపాధ్యాయులకు ప్రమాదం తప్పిందని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఊపిరిబిల్చుకున్నారు.



# పీజీ హాస్టల్స్ లో మెస్ సౌకర్యం కల్పించాలనే డిమాండ్

**వారధి న్యూస్, సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా కేంద్రం లోని పీజీ బాయ్స్ మరియు గర్ల్స్ హాస్టల్స్ లో మెస్ సౌకర్యం కల్పించాలని ఎస్ ఎఫ్ ఐ సిద్ది పేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు.

గురువారం విద్యార్థులతో కలిసి వారి సమస్యలను చర్చించగా, సిద్దిపేటలోని పీజీ హాస్టల్స్ కి మెస్ లేకపోవడం వల్ల ఇతర జిల్లాల నుండి వచ్చిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. వెంటనే మెస్ ఏర్పాటు చేయాలని కోరారు.అదే సమయంలో, పీజీ కాలేజీకి వెళ్లే దారిలో గేట్ మరియు ప్రయోగ శాల లేని విషయాన్ని కూడా గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వేణు, రవి, మహేష్, కృపాకర్, నిరంజన్, గోపాల్ ఉదయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** అచ్చంపేట మండలం మన్నె వారి పల్లి ఎస్ ఎల్బీసి ప్రాజెక్ట్ సందర్శనకు శుక్రవారం విచ్చేస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , ఎమ్మెల్యేలు ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు సందర్శనకు విచ్చేస్తున్న సందర్భంగా ఎస్ ఎల్ బి సి ప్రాంతంలోని డిప్యూటీ సీఎం మంత్రులు పర్యటించనున్న స్థలాలను అచ్చంపేట ఎమ్మెల్యే గురువారం రాత్రి సందర్శించి ఏర్పాటును పరిశీలించారు పర్యటన విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్ సిఐ రవీందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు

# 21న చలో హైదరాబాద్

- **సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు**



**వారధి న్యూస్, సూర్యాపేట:** తెలంగాణ సాయుధ పోరాటాల 76వ వార్షికోత్సవ వేడుకలు రావి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బంజారాహిల్స్ లోని లోటస్ పాండ్ లో జరుగుతున్నాయని, అందులో సూర్యాపేట జిల్లా నుంచి ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మబిక్షో భవనంలో ఆయన చేసిన ప్రకటనలో, "కమ్యూనిస్టుల సారథ్యంలో సామాన్య ప్రజలు సాగించిన సమరభేరి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం" అని తెలిపారు.ఈ పోరాట స్ఫూర్తి ఎప్పటికీ తెలంగాణ ప్రజల గుండెల్లో చైతన్యాన్ని రగిలిస్తుందని ఆయన అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలని, అమరులైన వీరులకు స్మృతి చిహ్నం ఏర్పాటు చేయాలని కోరారు.మతోన్మాద కుట్రలను తిప్పి కొట్టాలని, హైదరాబాదులో జరిగే ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

“

ఆమె(?)ను చూడగానే ‘సౌందర్యలహరీ స్వప్నసుందరీ నువ్వే నా ఊపిరి...శృంగారలహరీ స్వర్ణమంజరీ రావే రసవాహిని’ అని పాడుకోకుండా ఉండలేరు. అంతెందుకు ఆడవాళ్లు సైతం ఈర్ష్యపడే అజంతా శిల్పంలాంటి ఆ రూపురేఖలకు మనసు పారేసుకోని వారుండరు. ఒక చిరునవ్వు నవ్వితే మడికట్టుకున్న మగాడు సైతం మంత్రముగ్దుడిలా ఆ అందం ముందు మోకరిల్లాల్సిందే.కానీ&సౌందర్యరాశి ఆమె కాదని తెలిసిన మరుక్షణం... మరుజన్మకైన కరుణిస్తావా? ఈ క్షణమే మరణిస్తా.. ఆందమైన అమ్మాయిగా జన్మిస్తావా? నీ కోసం వేచిచూస్తా.. అంటూ నిట్టూర్చకమానరు. మగాడిగా పుట్టి తనలోని ఆడతనానికి తలవంచి అవయవమార్పిడితో అమ్మాయిగా మారిన ట్రాన్స్‌జెండర్ ‘నీతూ’ మనసు అంతరంగాల్లోకి ఒకసారి తొంగిచూద్దాం.




# అన్నీ ఉన్నా... అంటరాని చందమామను..

ట్రాన్స్ జెండర్ అనగానే రైళ్లల్లో చప్పట్లు చరుస్తూ బయపెట్టి యాచించడం, షాపుల వెంట తిరుగుతూ డబుల్ మీనింగ్ మాటలతో షాపువారితో వ్యగ్యంగా మాట్లాడి బలవంతంగా డబ్బులు వసూలు చేయడం, మరి కొంతమంది శరీరంతో వ్యాపారం చేస్తారనే అభిప్రాయమే చాలామందిలో ఉంది. కానీ ‘నీతూ’ది దీనికి భిన్నమైన జీవితం.నీతూ విద్యావంతురాలు. ఆమె బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్ డిగ్రీ చేయడమే కాకుండాఒక ఎన్జీవోలో పనిచేస్తూ తనకాళ్ల మీద తను నిలబడడమే కాదు తనలాంటి మూడోరకానికి సలహాలు, సూచనలు ఇస్తూ సామాజిక రంగంలోనూ రాణిస్తున్నది.

‘మాది ప్రస్తుత మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్. నా అసలు పేరు సిద్ధూ.. మానాన్న సింగరేణి కార్మికుడు కావడంతో నా చదువంతా సింగరేణి స్కూల్‌లోనే సాగింది. నాకు ఒక అక్క, ఒక తమ్ముడు. నాలో అంతరంగంలో దాగిన ఆడతనాన్ని చిన్నతనంలోనే గుర్తించాను. కానీ అమ్మ,నాన్నలు బంధువులు, చుట్టూ ఉన్నవారు ఏమనుకుంటారో అనే భావనతో ఎవరికీ చెప్పుకోలేక పోయాను. దీంతో డ్రెస్సింగ్‌లో అబ్బాయిగా, అంతర్లీనంగా అమ్మాయిగానే పెరిగాను. కానీ నాలోని ఆడతనం నా స్నేహితుల ముందు నన్ను ‘ఆడంగి’ ని చేసింది. తోటి వారు నా పక్కన కూర్చునేవారు కాదు. హేళన చేసేవారు, అవమానించేవారు. ‘ఆడంగి’నంటూ ఏడిపించేవారు. ‘కొజ్జా’ అంటూ హేళన చేసేవారు. ‘తేడ’ గాడంటూ వెక్కిరించేవారు. అన్నీ వింటూ ఏమీ చేయలేక నాలో నేనే కుమిలిపోయేవాన్ని. నాలోని లోపమెంటో అర్థమయ్యేదికాదు. అందరూ అబ్బాయిల్లా నేనెందుకు ఉండలేకపోతున్నానో ఎంత ప్రయత్నించినా తెలిసేదికాదు. నా మాటలు, నడక, నడతలో ఆడతనమే కనిపించేది. ఒక్కోసారి జన్మనిచ్చిన దేవున్ని తిట్టుకోవడం తప్ప మరేం చేయలేక కుమిలికుమిలి ఏడ్చేవాణ్ణి. నాలోని లోపం నన్ను స్నేహితులకు దూరంగా ఉండేలా చేసింది. తోటి స్నేహితులు మాట్లాడేమాటలు నన్ను ఒంటరివాన్ని చేశాయి. ఒక్కోసారి ఆత్మహత్య చేసుకోవాలన్నంత కోపం వచ్చేది. కానీ ఇలా లోపంతో పుట్టడం నా తప్పా? అని ప్రశ్నించుకునేవాన్ని. అంతేకాదు నాకు చదువంటే చాలా ఇష్టం అందుకే బాగా చదువుకుని, నా చదువుతోనే అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్న దృడసంకల్పమే నన్ను నడిపించింది.

**మలుపు తిరిగిన జీవితం..**

ఎక్కువగా స్నేహితులు లేకపోవడంతో స్థానికంగా ఉన్న సింగరేణి స్టేడియంకు వెళ్లి కూర్చునేవాన్ని. నిజానికి అక్కడే నా జీవితం మలుపుతిరిగింది. తరుచుగా అక్కడికి వెళుతున్న సమయంలో శ్రీరాంపూర్‌కు చెందిన ఒక యువకుడు నాకు పరిచయం అయ్యాడు. మాట మాట కలిసింది. ఆ మాటల్లోనే తెలిసింది




**చదువు గుర్తుకొచ్చి...**

**తిరిగి వరంగల్‌కు వచ్చిన తర్వాత బిక్షాటన చేయాలంటే కాస్తా ఇబ్బందిగా అనిపించింది. నాన్న సింగరేణి జాబ్ చేసేవాడు కనుక ఏనాడు తిండికి, అవసరాలకు ఇబ్బంది కలుగలేదు. కానీ ట్రాన్స్‌జెండర్‌గా మారిన తర్వాత నాకు నేను జీవించడమే కష్టమనిపించింది. తిరిగి ఇంటికి వెళ్లే ధైర్యం చేయలేకపోయాను. నిజానికి నేను ట్రాన్స్‌జెండర్‌గా మారిన విషయం కూడా అమ్మనాన్నలకు తెలియకుండా చాలాకాలం వరకు దాచాను. నేను ఎంబీఎ గ్రాడ్యుయేట్‌ను.. అందుకే ఉద్యోగ ప్రయత్నాలు మొదలు పెట్టాను. కానీ అయితే ఆడ లేదా మగ వారికి తప్ప నాలాంటి వారికి ఉద్యోగం ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాలేదు. కష్టమైన ఇష్టపడి చదివిన చదువుకు ఉద్యోగం రాదని తెలిసి మరింత కుంగిపోయాను. అయినా నా ప్రయత్నాలు మాత్రం ఆపలేదు.**

ఏంటంటే తనుకూడా నాలాంటి లోపంతోనే బాధపడుతున్నాడని, ఇద్దరం మంచి స్నేహితులమయ్యాం. అప్పటి వరకు నాకు తెలియని అవయవమార్పిడి గురించి ఆయనే చెప్పారు. మా ప్రాంతంలో ఉన్న ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ గురించి వివరించాడు. అప్పుడు నా మీద నాకు మరింత నమ్మకం పెరిగింది.

ఇంటర్ తర్వాత డిగ్రీ చేయడానికి వరంగల్ వెళ్లాను. అక్కడే ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీని లీడ్ చేస్తున్న రోషిణిని కలిశాను.వారితో ఉంటూ అనేక విషయాలు తెలుసుకున్నాను. అప్పుడే నేను పూర్తిగా అమ్మాయిగా మారి పోవాలని దృడంగా నిర్ణయించుకున్నాను. అయితే నా చదువుకు ఆటంకం కలుగకుండా ఉండడం కోసం కొంతకాలం వేచిచూడాల్సి వచ్చింది. ఎట్టకేలకు కాకతీయ యూనివర్సిటీ నుంచి ఎంబీఏ పూర్తి చేశాను. ఆ తర్వాత నా ప్రయత్నాలు మొదలు పెట్టాను. నాలాంటి మరి కొందరి ఆర్థిక సహా కారంతో ఢిల్లీ వెళ్లి సర్జరీ చేయించుకున్నాను.అక్కడే కొంతకాలం భిక్షాటన కూడా చేశాను. అప్పటివరకు సిద్దూ గా ఉన్న నేను నీతూ గా కొత్త రూపంలోకి మారిపోయాను.



**కమ్యూనిటే ఆదుకుంది**

ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్న సమయంలో మా కమ్యూనిటీ వాళ్లే నన్ను ఆదరించారు. ధైర్యం చెప్పారు. భోజనం పెట్టారు. బట్టలు ఇచ్చారు. వాళ్లలో చాలామంది పెద్దగా చదువులేని వారు. చదువుకున్న వారు ఉన్నా వారి స్థాయికి తగిన పని చేద్దామన్నా ఎవరూ ఇవ్వరు. దాంతో వారు పొద్దంతా రైళ్లు, షాపుల్లో , రోడ్లమీద బిక్షాటన చేసేవారు. అదీ చాలక కొంతమంది రాత్రి పూట సెక్స్‌వర్క్ కూడా చేసేవారు. అంతటి దౌర్భగ్యపు స్థితిలో ఉన్న వారి వద్ద ఉంటూ వారికి భారం కాకూడదన్న ఉద్దేశంతో నేనూ బిక్షాటన మొదలు పెట్టాను. రైళ్లల్లో యాచించడం అంటే చాలా ఇబ్బందిగా అనిపించేది. ఒక్కొక్కరూ ఒక్కో రకంగా అవమానించేవారు. కొంతమందైతే ఎక్కడెక్కడో చేతులు వేసేవారు. మా మీద జోకులు వేస్తూ నవ్వుకునేవారు. అవమానాలు, ఛీత్కారాలు, హేళనలు ఎన్నో భరించాను. ఆత్మాభిమానం చంపుకుని బిక్షాటన చేయాల్సి వచ్చింది.

**ఒక్క ఛాన్స్...**

ఒకవైపు బిక్షాటన చేస్తున్న క్రమంలోనే వివిధ ఎన్జీవో సంస్థల ప్రకటనలు చూసేదాన్ని. వాటికి దరఖాస్తు చేసేదాన్ని. అలా నా విద్యార్హతులు, క్రమశిక్షణ, అంకితభావం చూసిన విజయవాడకు చెందిన అలయెన్స్ సేవా సంస్థ జిల్లా అడ్వోకసీ ఆఫీసర్‌గా తొలి అవకాశం ఇచ్చింది. అక్కడే మూడేండ్లు పనిచేశాను. ఆ తర్వాత హైదరాబాద్‌కు చెందిన మారియడ్ అనే ఎన్జీవో స్టేట్ అడ్వొకసీ ఆఫీసర్‌గా అవకాశం కల్పించింది. అలా హైదరాబాద్‌లో అడుగుపెట్టిన నేను ఆ సంస్థ ఆధ్వర్యంలో హిజ్రాలు, ట్రాన్స్ జెండర్స్ సంక్షేమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాను. సమాజంలో మా కమ్యూనిటీ మీద జరుగుతున్న ఎన్నో దాడులపై కార్యక్రమాలు నిర్వహించాను.

**అమ్మనాన్నలు గుర్తుకచ్చినప్పడల్లా..**

ఇదంతా జరుగుతున్న క్రమంలో మా కుటుంబ సభ్యులకు ఫోన్‌లో అందుబాటులో ఉన్నప్పటికీ ఏనాడు నేను ఇలా మారాను. అని చెప్పలేక పోయాను. పండుగలు, ఉత్సవాలు వచ్చిన సమయంలో ఇంటికి వెళ్లాలని, అమ్మనాన్నలతో సంతోషంగా గడపాలని ఎన్నోసార్లు అనిపించింది. వారు గుర్తుకు వచ్చినప్పుడల్లా ఒంటరిగా కూర్చుని ఏడ్చేదాన్ని. లోపం లేకుంటే వారితో ఉండేవాన్ని కదా? అని కుమిలిపోయేదాన్ని. ఇంటికి వెళ్లాలని ఎన్నిసార్లు అనిపించిందో...కానీ మగాడిగా ఇంటి నుంచి భయటకు వచ్చి ఆడదానిగా ఇంట్లోకి వెళ్తే వారు తట్టుకోగలరా? అన్న సందేహం నన్ను ఇంటికి తిరిగి వెళ్లకుండా చేసింది. నా వల్ల నా తల్లిదండ్రులు ఎక్కడ అవమానాలు పడుతారో అనే భయం కూడా నన్ను కుటుంబానికి దూరం చేసింది. కానీ వారికి అనుమానం రానే వచ్చింది. ఎన్నిసార్లు ఇంటికి రమ్మన్న రాకపోయేప్పటికీ వారు నిలదీశారు. అప్పుడు చెప్పక తప్పిందికాదు. మొదట కుటుంబమంతా కన్నీరు పెట్టుకున్నప్పటికీ ఆ తర్వాత నేను జీవిస్తున్న విధానం, ఉద్యోగం చేస్తూ నా కాళ్ల మీద నేను బతుకుతున్న తీరు వారిని తిరిగి నాకు దగ్గర చేసింది. నేను ఇప్పటికీ పెద్దగా ఇంటికి వెళ్లనప్పటికీ అమ్మనాన్నలే నా దగ్గరకు వస్తుంటారు. వారున్నంతకాలం నాకు ఎంతో సంతోషం. ఇప్పుడు వాళ్లు నన్ను అమ్మాయిగానే భావిస్తున్నారు. ఇప్పుడు నేను ఒక ఎన్జీవో లో పనిచేస్తూ నా కళ్లమీద నేను నిలబడడమేకాకుండా నాలాంటివారికి ఎంతోకొంత సాయం చేస్తున్నా.

**తనలాంటివారికోసం**

ఒక ట్రాన్స్‌జెండర్‌గా మా సమస్యలేంటో నాకు తెలుసు. అనుభవపూర్వకంగా వాటిని తెలుసుకున్నాను కనుక నాలాంటివారికి ఎంతో కొంత సాయం చేయాలన్న సంకల్పంతో ‘మాతృఛాయ’ పేరుతో సామాజిక సేవా సంస్థను ప్రారంభించాను. ముఖ్యంగా కరోనా సమయంలో ట్రాన్స్‌జెండర్‌లు ఎదుర్కొన్న సమస్యలు నన్ను కదిలించాయి. సామాన్యులే ఎలా జీవించాలో తెలియని కరోనా సమయంలో మమ్మల్ని చూస్తేనే ఈసడించుకునేవారు మమ్మల్ని ఆదరించే అవకాశం లేదు. అందుకే మాకు మేమే సాయమవ్వాలనుకున్నా. రోజు బిక్షాటన మీదే ఆధారపడి జీవించేవారికి జీవనాధరం లేకుండా పోయింది. అందుకే వారిని ఆదుకోవాలన్న ఉద్దేశంతో పరివార్ సంస్థ సహకారంతో సుమారు 400మందికి బియ్యం, నిత్యవసరాలు అందించాను. భవిష్యత్‌లో ట్రాన్స్‌జెండర్‌లా సమస్యలపట్ల స్పందించడమే కాకుండా వారి ఆరోగ్య విషయంలోనూ సలహాలు సూచనలు అందించేలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటున్నా.





**అన్నీ ఉన్నా...**
**అంటరాని చందమామలం**

**అందరిలాగే మేమూ అమ్మ కడుపులోనే పుట్టాం. అందరిలాగే పెరిగాం...కానీ మాలోని హార్మోన్స్‌లోపం వల్ల ఇలా మిగిలిపోయాం. అవయవమార్పిడి చేయించుకుని పూర్తి ఆడవారిగా మారినప్పటికీ ఇంకా మేము అంటరాని చందమామలమే...జానెడు పొట్టకోసం చేతులు చాచి అడిగితే మీకు తోచినంత ఇవ్వండి కానీ..తొందరపడి చేయిచేసుకోకండి. మాలో కొంతమంది చెడ్డవాళ్లు ఉండచ్చు. కానీ అందరినీ అలాగే చూడకండి. ట్రాన్స్‌జెండర్‌లు అయినంత మాత్రాన మేము అంటరానివారిమేం కాదు కదా? మాకూ రిజర్వేషన్ సౌకర్యం, ఓటు వేసే అవకాశం వచ్చినప్పటికీ ఇంకా సమాజం మాత్రం మమ్మల్ని వెలివేసినట్టే చూస్తోంది. నిజానికి నాలాగే మాలో ఎంతోమంది ఉన్నత చదువులు చదువుకున్నవారున్నారు.వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించగలిగితే సామాన్యులకంటే ఎక్కువగా అంకితభావంతో పనిచేస్తారు. ఆ ఒక్క అవకాశం ఇచ్చేవారికోసమే మా అన్వేషణ.**



మధుకర్ వైద్యుల
సీనియర్ జర్నలిస్ట్

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక

# Movie Time మూవీ టైమ్



# ప్రభాస్‌తో అవకాశం కష్టమే?

అనుష్కశెట్టి.. తమన్నా భాటియా.. త్రిష.. కాజల్.. అన్ను .. శ్రద్ధా కపూర్.. దిశా పటానీ.. ఇలా చాలామంది అగ్రకథానాయికలు టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ సరసన నటించారు. కానీ ఈ లిస్ట్ లో ప్రతిభావంతురాలైన సమంత పేరు ఎందుకు లేదు? ఆ ఇద్దరి కెరీర్ సుదీర్ఘ రన్ తో విజయవంతంగా కొనసాగినా ఎందువల్ల కలిసి పని చేయలేదు? ఇలాంటి ఎన్నో సందేహాలు అభిమానులకు ఉన్నాయి. కానీ ఆ ఇద్దరికీ నడుమ అలా సెట్ కాలేదు అంతే! అయితే హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ప్రభాస్ చిత్రంలో సమంత నటిస్తే బావుంటుందని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. సోషల్ మీడియాల్లో దీనికి డిమాండ్లు ఊపందుకున్నాయి. కానీ సమంతకు ఇంకా అలాంటి ఛాన్స్ దొరకడం సులువు కాదని తేలిపోయింది. దీనికి కారణం ఇప్పటికే ప్రభాస్ సరసన ఇద్దరు కథానాయికలు ఎంపికయ్యారని తెలిసింది. ఇంతకుముందే ఒక హీరోయిన్ గా ఇమాన్విని ఎంపిక చేసారు. తాజా సమాచారం మేరకు.. రెండో హీరోయిన్ ని ఓకే చేసేశారు.. కానీ సమంతను నటింపజేయాలని అభిమానులు కోరుతున్నారు. ఇప్పటికి సామ్ కి నో ఛాన్స్! అని సరిపెట్టుకోవాల్సి ఉంది.



# నవంబర్ 14న 'కంగువ'

స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ' నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. అక్టోబర్ 10వ తేదీన రావాల్సిన 'కంగువ' మరిన్ని హంగులతో ముస్తాబై నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా విడుదల చేసిన వీడియో ఆకట్టుకుంటోంది. 'కంగువ' చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్ తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను నైజాం ఏరియాలో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు. 'కంగువ' నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన సిజిల్ టీజర్, పోస్టర్స్, ఫైర్ సాంగ్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ భారీ చిత్రాన్ని బిగ్ స్క్రీన్ మీద చూడాలనే ఆసక్తితో ప్రేక్షకులంతా వెయిట్ చేస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్ జానర్ లో ఇప్పటిదాకా తెరపైకి రాని ఒక కొత్త కాన్సెప్ట్ తో 'కంగువ' ప్రేక్షకుల్ని ఆకట్టుకోబోతోంది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ నుంచి వస్తున్న మరో బిగ్గెస్ట్ మూవీగా 'కంగువ' సినిమాపై భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.



# 'మా నాన్న సూపర్ హీరో' సాంగ్ రిలీజ్

నవ దళపతి సుధీర్ బాబు అప్ కమింగ్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మా నాన్న సూపర్ హీరో'లోఎమోషనల్ ప్యాక్డ్ రోల్ లో కనిపించనున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని CAM ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి V సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. రీసెంట్ గా రిలీజైన ఈ మూవీ టీజర్ స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ నాన్న సాంగ్ ని రిలీజ్ చేసి మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేసారు. ప్రతి కొడుకు తన తండ్రికి హార్ట్ ఫుల్ గా రాసే ప్రేమ లేఖ లాంటి అనుభవాన్ని ఇచ్చే ఈ సాంగ్ లో కొడుకు తన తండ్రి పట్ల ఉన్న ప్రేమ, అభిమానాన్ని అందంగా ప్రజెంట్ చేస్తోంది. తన తండ్రి తనను పూర్తిగా నెగ్లెట్ చేసినప్పటికీ, అతనితో సమయం గడపడానికి కొడుకు ఆనందపడతాడు. పెళ్లి భోజన సమయంలో సుధీర్ బాబు తన తండ్రికి నీళ్ళు అందజేస్తూ, తన అభిమానాన్ని చూపించడం ఈ సాంగ్ లో హైలెట్ మూమెంట్ గా నిలిచింది. జై కృష్ణ అద్భుతమైన నెంబర్ ని స్కోర్ చేశారు. లక్ష్మీ ప్రియాంక లిరిక్స్ భావోద్వేగాలను ఇంటెన్స్ గా ప్రజెంట్ చేస్తోంది. నజీరుద్దీన్ వోకల్స్ డెప్త్ ని యాడ్ చేశాయి. రాజు సుందరం కొరియోగ్రఫీ ఇంపాక్ట్ ఫుల్ గా వుంది. సుధీర్ బాబు కూల్ గా కనిపించారు, సాయాజీ షిండే ఎరోగెంట్ ఫాదర్ గా తన నేచర్ చూపించారు. నాన్న సాంగ్ విజువల్స్ హత్తుకునేలా ఉన్నాయి, ఈ సాంగ్ తండ్రి కొడుకు బాండింగ్ కి మెమరబుల్ ట్రిబ్యూట్ లా వుంది.